తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ శుక్రవారం, 28 జూన్ 2024 పేజీల్-12

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

### గురుకులాల్లో స్పెషల్ కోటా ఇవ్వాలి
### ప్రభుత్వం వెంటనే సర్క్యులర్ జారీ చేయాలి
### విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి



**హైదరాబాద్,జూన్ 27:** రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి

మిగతా 2లో..





# నగరంలో పలుచోట్ల భారీవర్షం

## అప్రమత్తం అయిన జీహెచ్ఎంసీ సిబ్బంది

## రాగల రెండురోజుల్లో రాష్ట్రంలో భారీవర్షాలు

**హైదరాబాద్,జూన్27:**
నగరంలోని పలు చోట్ల గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కేపీహెచ్బీ, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, నిజాంపేట్, ప్రగతినగర్, బోరబండ, యూసుఫ్‌గూడ, జూబ్లీహిల్స్, మైత్రీవనం, అమీర్‌పేట, పంజాగుట్ట, రామంతాపూర్, ఉప్పల్, దిల్‌షుక్‌నగర్, ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ తదితర ప్రాంతాల్లో వర్షం పడింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనచోదకులు ఇబ్బంది పడ్డారు. వరద ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. రాష్ట్రంలో రాగల వారంరోజులు పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలతో పాటు ఉపరితల గాలులు వీస్తాయని పేర్కొంది. గురువారం నుంచి శుక్రవారం వరకు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో బలమైన ఉపరితలగాలులు వీస్తాయని పేర్కొంది. శుక్రవారం నుంచి శనివారం పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో ఉపరితల గాలులువీస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇక గడిచిన 24 గంటల్లో జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, సిద్దిపేట, హన్మకొండ, జనగామ జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. పలుచోట్ల మోస్తరు వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.

## రైతుబంధు ఎప్పుడిస్తారో చెప్పండి

### జడ్పీ సమావేశంలో హరీష్ రావు డిమాండ్

**సిద్దిపేట,జూన్27:** రైతు బందు డబ్బులు ఎప్పుడు వేస్తారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ప్రశ్నించారు. రైతుభరోసా విధివిధానాలు ఏమిటని అడిగారు. రైతుబంధు పంట అయ్యాక ఇస్తారా?.. పంట ముందు ఇస్తారా? అంటూ హరీష్ రావు ప్రశ్నల వర్షం కురిపించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘంలో జడ్పీ చైర్మన్ రోజా శర్మ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్

మిగతా 2లో..



## ప్రేమపేరుతో బాలికపై రెండేళ్లుగా అత్యాచారం

### నగ్నవీడియోలు తీసి కానిస్టేబుల్ బెదిరింపులు
### ఫిర్యాదుతో బండారం బట్టబయలు.. అరెస్ట్

**హైదరాబాద్,జూన్27:**
ప్రేమ పేరుతో బాలికపై అత్యాచారం చేసిన కానిస్టేబుల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ వెల్లడించారు. హైదరాబాద్ శివారులో నివసించే బాలికను కానిస్టేబుల్ ప్రదీప్ ప్రేమ పేరుతో లోబర్చుకొని అత్యాచారం చేశాడు. వీడియోలు తీసి బెదిరిస్తూ.. నాలుగేళ్లుగా బాలికపై అఘాయిత్యానికి పాల్పడుతున్నాడు. గతేడాది వేరే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తోన్న ప్రదీప్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని.. రిమాండ్‌కి తరలించారు. అయితే మైనర్ అమ్మాయిలను బెదిరించి వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా.. వారిని వాడుకుంటున్నట్లుగా బాధితులు వాపోయారు. ఫొటోలు మార్ఫింగ్ చేసి అమ్మాయిల ఫోన్లకు పంపిస్తూ

మిగతా 2లో..

## ఆరోగ్య సంరక్షణలో నర్సింగ్ అధికారుల కీలక పాత్ర

### సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి
### టిజెఎస్ అధ్యక్షులు ప్రో. కోదండరాం

ప్రజల ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం,ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో నర్సింగ్ అధికారులు కీలక పాత్ర పోషిస్తారని, అనేక సమస్యలతో సతమతమౌతున్న నర్సింగ్



## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

మొదటిపేజీ తరువాయి..

బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, బి. రాజశేఖర్, కార్యదర్శులు, జగదీశ్వర్, గంద్ర నవీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ్ కుమార్, రమేష్ తదితరులు గురువారం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని,ప్రభుత్వ కార్యక్రమాలను,పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేది.. క్షేత్రస్థాయిలో సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేది జర్నలిస్టులే అని, ఒక రకంగా అటు ప్రభుత్వంతో ప్రజలతో ఉంటూ సర్వీసు చేస్తున్న వారి జాబితాలో జర్నలిస్టులు ప్రధానంగా ఉన్నారనిఅన్నారు. రాష్ట్ర కేంద్రంతో పాటు జిల్లా, మండల కేంద్రాల్లో పనిచేసే జర్నలిస్టులకు తక్కువ జీతాలు ఉండటంతో ఆర్థిక సమస్యలతో జీవనం సాగిస్తున్నారని ఫెడరేషన్ నేతలు వివరించారు. ÷ూష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున గురుకులాలను ఏర్పాటు చేసి,÷ూణ్యమైన విద్యను అందిస్తోందని, అయి-ంతే తమ జర్నలిస్టుల పిల్లలకు ఈ గురుకులాల్లో ప్రత్యేక కోటా కింద అడ్మిషన్లు కల్పించాలని విజ్ఞప్తి వారు÷రిళిరారు. అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇప్పించేలా ప్రభుత్వం నుంచి సర్క్యులర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ÷-రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వం తరపున తమవంతు సహకారం అందించాలని,ర్నలిస్టుల సంక్షేమం కోసం మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలని సంఘం నాయకులు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కోరారు. గురుకుల విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ప్రత్యేక కోటా ద్వారా సీట్లు కేటాయించాలని కోరారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందించారు.

## ఆరోగ్య సంరక్షణలో నర్సింగ్ అధికారుల కీలక పాత్ర

మొదటిపేజీ తరువాయి..

అధికారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకవస్తానని టిజెఎస్ అధ్యక్షులు ప్రొ. కోదండరాం పేర్కొన్నారు. హైదరాబాద్, నాంపల్లి, తెలుగు యూనివర్సిటీ, ఆడిటోరియం లో గురువారం తెలంగాణ నర్సింగ్ అధికారుల సంఘం రాష్ట్ర సదస్సు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవి కిరణ్ పవ్వడి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. శివ సాయి కృష్ణ స్వాగతం పలుకగా, ప్రొ. కోదండరాం ముఖ్యఅతిథిగా, ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.రాగన్న గౌడ్, సంఘం సలహాదారు బి. వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక అథితులుగా పాల్గొన్నారు. ఈ సదస్సునుద్దేశించి ప్రొ. కోదండరాం మాట్లాడుతూ గత ÷ుఆర్ఎస్ ప్రభుత్వం నర్సింగ్ అధికారుల సమస్యల పట్ల ఉదాసీన వైఖరి ప్రదర్శించిందని నర్సింగ్ ఉద్యోగుల బదిలీలలో స్థానికత పాటించలేదని, డీఏ, పిఆర్సి పెంపును పట్టించుకోలేదని, ఆసుపత్రులలో కనీసం నర్సింగ్ ఉ ద్యోగులకు దుస్తులు మార్చుకునే గది, త్రాగు నీరు, వాష్‌రూమ్‌లు వంటి మౌలిక దుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నర్సింగ్ అధికారులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ముఖ్యంగా జి.ఓ.నెంబర్ 317 ద్వారా స్థానికత కోల్పోయిన నర్సింగ్ ఉ ద్యోగులకు న్యాయం మరియు జాతీయ వైద్య మండలి నిబంధనల మేరకు ప్రతి 100 పడకల ఆసుపత్రిలో 5 మంది హెడ్ నర్సుల నియామకానికి సంబంధించి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరానికి కృషి చేస్తానని ప్రొ. కోదండరాం హామీ ఇచ్చారు. వై. నాగన్న గౌడ్ మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి ఒక కళ మరియు సైన్స్ అలాగే మానవతా సేవ అని, అనారోగ్యం నుండి కోలుకోవడానికి మరియు సరైన ఆరోగ్యం మరియు జీవన ÷ూణ్యతను నిర్వహించడానికి ప్రజలకు సహాయపడుతుందని తెలిపారు. అవసరమైన వైద్య సేవలను అందించే ఆరోగ్య సంరక్షణ అధికారుల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడివుందన్నారు. రాష్ట్ర ప్రజలకు సమర్థవంతమైన ఆరోగ్య సంరక్షణను అందించడానికి 'ఆరోగ్యకరమైన తెలంగాణ' నిర్మాణంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 7,000 మంది నర్సింగ్ అధికారులను నియమించిందని గుర్తు చేసారు. సంఘం ఐక్యతతో ఉంటేనే హక్కులు ÷ూదించబడుతాయని, ఆరోగ్య సంరక్షణ ప్రదాతలైన నర్సింగ్ అధికారులు సమస్యలపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ను కలసి పరిష్కరానికి కృషి చేస్తానని వై. నాగన్న గౌడ్ చెప్పారు. ఈ సదస్సులో తెలంగాణ నర్సింగ్ అధికారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి. కవిత, ఉపాధ్యక్షులు ఎస్. ÷ఎజీవన్, కె. విజయేశ్కాంత్, ఈ. స్వాతి, సహాయ కార్యదర్శులు ఎండి. అలావుద్దీన్, కె. రామ నాయుడు, కార్యనిర్వాహక కార్యదర్శిలు జి. నరేంద్ర ÷ూజన్, కె. వినోద్, కోశాధికారి జి. నరేష్, నేతలు రాజేందర్ రెడ్డి, నందకుమార్, మొగిరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు ఎప్పుడిస్తారో చెప్పండి

మొదటిపేజీ తరువాయి..

మను చౌదరి ఎమ్మెల్యేలు హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సిద్దిపేట జిల్లాను పదవ తరగతి ఫలితాల్లో రెండవ స్థానంలో నిలిపినందుకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. నాలుగు నెలల మధ్యాహ్నం భోజన కార్మికులకు జీతాలు వెంటనే విడుదల చేయాలి. విద్యార్థులకు ఒక్క జత బట్టలు మాత్రమే ఇచ్చారు. రెండవ జత బట్టలు అన్ని జిల్లాలకు ఇచ్చినట్లు సిద్దిపేట జిల్లకు వెంటనే ఇవ్వాలి. మన ఊరు మన బడి మిగిలిన పనులను వెంటనే పూర్తి చేసి ఇవ్వాల్సిన బిల్లులు ఇవ్వాలి. ఉపాధి హామి పథకంలో సీసీ రోడ్ పోసిన కాంట్రాక్టర్లకు 7నెలల నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఏప్రిల్, మే, జూన్ మూడు నెలల ఆసరా పెన్షన్లు రాలేదు. సకాలంలో పెన్షన్ రాక వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. కాళేశ్వరం కాలువలలో మట్టి పడి నీటి విడుదలలో ఇబ్బంది ఉంది కనుక వాటిని శుద్ధి చేయాలి. ఆరు నెలల్లో గ్రామపంచాయితీలకు రూపాయి రాలేదు. మహిళ ప్రాంగణం, వృద్ధాశ్రమం, వర్కింగ్ ఉమెన్ హాస్టల్ వాడుకలోకి తీసుకురావాలి. సఖి సెంటర్ సిబ్బందికి 7నెలలుగా వేతనాలు రాలేదు' అని హరీష్ రావు పేర్కొన్నారు.

## ప్రేమపేరుతో బాలికపై రెండేళ్లుగా అత్యాచారం

మొదటిపేజీ తరువాయి..

బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లుగా గుర్తించారు. తనతో పడుకోకపోతే ఆ ఫోటోలను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తానంటూ కానిస్టేబుల్ పలువురిని బెదిరిస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ మైనర్ బాలికతో గత రెండు సంవత్సరాల నుండి ఎఫైర్ ఉందని.. అయితే, ఆమె గర్భం దాల్చకుండా కీచకుడు పసరు పోసినట్లుగా గుర్తించారు. పైగా బాలిక నగ్న వీడియోలు తీసి బాలిక ఫోన్ కు కానిస్టేబుల్ పంపాడు. తాను పిలిచినపుడు తనతో గడపాలని బెదిరించడమే కాకుండా.. విడియోలు బయట పెడతానంటూ వేధించాడు. చేసేది ఏమి లేక ఆ బాలిక ఆ కానిస్టేబుల్‌కు లొంగి పోయింది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా నిందితుడు ప్రదీప్ పని చేస్తున్నాడు. 2020 బ్యాచ్ కు చెందిన ప్రదీప్.. రాజేంద్రనగర్, కొంపల్లి, కూకట్ పల్లిలో పని చేశాడు. అతను పని చేసిన ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఇదే వ్యవహారం నడిపాడు. ప్రదీప్ వ్యవహారం బయటకు పొక్కడంతో పై అధికారులు సీరియస్ అయ్యారు. బుధవారం సైబరాబాద్ కమిషనర్ ను బాధితురాలి కుటుంబ సభ్యులు కలిసి ఈ విషయం చెప్పడంతో విషయం బయటికి వచ్చింది. తమను కూడా కానిస్టేబుల్ ప్రదీప్ బెదిరించినట్లుగా బాలిక కుటుంబ సభ్యులు తెలిపారు. షీ టీమ్ సహాయంతో రాజేంద్రనగర్ పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రాహుల్ ఇచ్చిన హామీమేరకు రుణమాఫీ

మేయిన్ పేజీ తరువాయి..

భాజపాను కేసీఆర్ గెలిపించారు. కంచుకోట గా చెప్పుకొనే మెదక్‌లో భారాస మూడో స్థానంలో నిలిచింది. సిరిసిల్ల, సిద్దిపేటలో భాజపాకు అన్ని ఓట్లు పడ్డాయంటే అర్థమేంటని ప్రశ్నించారు. ఇన్నాళ్లూ ఎమ్మెల్యేలను దగ్గరకు రానివ్వని కేసీఆర్ ఇప్పుడు ఫామ్‌హౌస్ తలుపులు తెరిచారు. రాష్ట్రావతరణ దినోత్సవాలకు కేసీఆర్‌ను ఆహ్వానించాం. అక్కడ మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ కొనుగోళ్లపై విచారణ కోరింది భారాస ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డే. విచారణ కమిషన్ కేసీఆర్‌కు లేఖ రాయగానే విచారణ ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రావతరణ వేడుకల్లో విపక్ష నేత మాట్లాడే సంప్రదాయం ఉందా?గతంలో మాకు కనీసం ఆహ్వానం కూడా లేదని రేవంత్‌రెడ్డి అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ చేరికతో గందరగోళం నెలకొందని,ఇప్పుడు అంతా సర్దుకుందని.. పరిస్థితి చక్కబడిందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఇంకా ఖరారు కాలేదని సీఎం తెలిపారు. విద్యాశాఖ తన పరిధిలోనే ఉందని, అన్ని పరీక్షలు సవ్యంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. శాఖలకు మంత్రులు లేరనడం సరికాదన్నారు. మంత్రులు నిరంతరం సమీక్షలు చేస్తున్నారని, జీవన్‌రెడ్డి వల్ల కాంగ్రెస్‌కు నష్టం జరగాలని.. గుంట నక్కలు ఎదురు చూస్తున్నాయని, ప్రత్యర్థుల ఆశలు నెరవేరలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీవన్‌రెడ్డి అలక అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని ప్రతిపక్షాలు చూశాయి. కాంగ్రెస్ పట్ల ఆయనకున్న నిబద్ధత వారికి అర్థం కాదు. సీనియర్ నేత అయిన ఆయన సేవలను పార్టీ వినియోగించుకుంటుంది. పీసీసీ అధ్యక్షుడి పదవీ కాలం మూడేళ్లు. కొత్త అధ్యక్షుడిని నియమించమని అధిష్ఠానానికి ఇదివరకే చెప్పాను. మంత్రివర్గ విస్తరణ గురించి ఎక్కువగా ప్రచారం చేస్తున్నారు. అన్ని శాఖలకు సమర్థమైన మంత్రులు ఉన్నారు. విద్యాశాఖ నా పరిధిలోనే ఉంది. ఇప్పటివరకు అన్ని పరీక్షలు సవ్యంగానే నిర్వహించా. నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. కేసీఆర్ ఒక్కరే ప్రమాణస్వీకారం చేసి మంత్రులను నియమించకపోయినా ఆనాడు మీడియా ప్రశ్నించలేదు. కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తాం. బడ్జెట్‌లో నిధుల కోసం కేంద్ర మంత్రులను కలుస్తున్నాం. త్వరలో ప్రధాని మోదీని, కేంద్ర హోంమంత్రిని కలుస్తాం. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో రాష్ట్రాభివృద్ధే మా ధ్యేయం. తెలంగాణ ప్రజలకు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయబోతున్నాం. ఆనాడు సోనియా గాంధీ తెలంగాణ ఇస్తానని చెప్పి ఆ వాగ్దానాన్ని నెరవేర్చారు. రాష్ట్రంలో ఎలాంటి ఘటనలు జరగకుండా ఎన్నికలు పూర్తయ్యాయి. దానిపై విమర్శించడానికి భారాసకు అవకాశం లేకుండా పోయింది. శాంతిభద్రతలను కాపాడుకుంటూ ముందుకు వెళ్తున్నాం. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌తో ఎలాంటి సమస్యలు లేవు. ఏమైనా ఉంటే పరిష్కరించుకోవడానికి సిద్ధంగా ఉన్నాం.

ఫామ్ హౌస్‌లో పడుకోవడానికి తాను కేసీఆర్‌ని కాదని, క్యాలెండర్ డేట్ ప్రకారం నిర్దిష్టంగా ముందుకు వెళ్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యాశాఖ మీద అనేక రివ్యూలు చేశామని, ఏ ఒక్క శాఖ ఖాళీగా లేదని అన్ని శాఖలకు మంత్రులు ఉన్నారని, సమర్థవంతంగా పని చేస్తున్నారని చెప్పారు. కేంద్రంలో అన్ని శాఖల మంత్రులను కలుస్తున్నామని, బీజేపీ పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు కూడా కేంద్రాన్ని కలవలేదని రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌కు ఓట్లు వేయకపోతే ప్రజల తప్పు అన్నట్టు కెసిఆర్ మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి వేయించారని ఆరోపించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కులగొట్టాలని చూస్తున్నారంటూ కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మంత్రి



వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసుకొని కేంద్రం నుంచి రావాల్సిన అంశాలు...పక్క రాష్టంతో సంబంధాలు కొనసాగిస్తామని, రోజుకు 18 గంటలు పని చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యుత్‌పై కమిషన్ తాము ప్రతిపాదించలేదని.. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీలో డిమాండ్ చేశారని, దీంతో రిటైర్డ్ జడ్జితో విచారణకు ఆదేశించామన్నారు. వాళ్లు కమిషన్ అడిగారు.. మేము కమిషన్ వేశామని.. కేసీఆర్ తన వాదనను కమిషన్ ముందు వినిపించుకునే అవకాశం వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో జీవన్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టిలి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

### ప్రతీ బాలిక చదువుకునేలా చూడాలి ప్రతీ గ్రామంలో బాలికా మండలిని ఏర్పాటు చేసి బాల్య వివాహాలను అరికట్టాలి

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్27:** నారాయణపేట జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టి, ప్రతి బాలికా చదువుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం నారాయణపేట జిల్లా






కలెక్టర్ సమావేశ మందిరంలో బేటి బచావో- బేటి పడావో,బచ్ పన్ బచావో ఆందోళన్, చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....బాలికల విద్యకు పెద్దపీట వేసిన ప్రభుత్వం ప్రతి బాలిక చదువుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలోని ప్రతీ గ్రామంలో బాలికా మండలిని ఏర్పాటు చేసి బాల్య వివాహాలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఇలాంటి కార్యక్రమాలు, శిక్షణల తర్వాత ఆరు నెలలలో మంచి ఫలితాలు వస్తాయని కలెక్టర్ తెలిపారు. గత కలెక్టర్ కోయ శ్రీ హర్ష బాల్య వివాహాల నిర్మూలన కోసం చేపట్టిన అన్ని రకాల చర్యలను యదావిధిగా కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా బీ బీ ఏ డైరెక్టర్ వినయ్ సింగ్ మాట్లాడుతూ బాలిక విద్యకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.లైంగిక వేధింపులపై సర్వే నిర్వహిస్తామని ఆయన తెలుపగా,సర్వేకు టైం లైన్ ఉందా అని కలెక్టర్ అడిగారు.200 మందితో బాలిక మండలి ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ కు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, సీ.డబ్ల్యూ చైర్మన్ అశోక్ శ్యామల,జి సి డి ఓ పద్మ నళిని, డిపిఓ సుధాకర్ రెడ్డి, విజయ్ కుమార్, జిల్లా మహిళా సాధికారిత సమన్వయకర్త నరసింహులు,సిడిపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, చైల్డ్ హెల్ప్ లైన్,ఐ సి పి ఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ కు ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ కు ఆహ్వానం

**దోమ జూన్ 27 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా దోమ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఈనెల 30.06.2024 న జరిగే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



సందర్భంగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ని గౌరవప్రదంగా కనకం మొగులన్న పీఏసియస్ చైర్మన్,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ సమక్షం లో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పి.రఘురాం,వెంకటయ్య, సాయిబాబు, నర్సింలు,లక్ష్మణ్, ఎల్లయ్య వెంకటయ్య, ప్రభు, ఆనందం తదితరులు కలసి ఆహ్వానించడం జరిగింది.

## మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు

### సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### వరిగుంతంలో ఆగస్టు 18 న పాపన్న విగ్రహ ఆవిష్కరణ

**కొల్చారం ప్రజాజ్యోతి :** తెలంగాణాలో మొఘల్ రాజు అప్పటి పాలకుల, అంతకంతకు పెరుగుతున్న ముస్లింల ఆధిపత్యాన్ని అంతం చెయ్యాలని, తాబేదారులు, జమీనుదారులు, జాగీర్దారులు, దొరలు, భూస్వాములు చేసే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించిన మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘం మండల అధ్యక్షుడు వెంకట్ గౌడ్ ( గజినీ )నాయకులు మల్లేష్ గౌడ్, దయాకర్ గౌడ్,శేఖర్ గౌడ్, పాండరి గౌడ్, శ్రీధర్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్, విఠల్ గౌడ్, ఉపేందర్ గౌడ్ లు కొనియాడారు .గురువారం నాడు లక్ష రూపాయలతో విజయవాడ లో తయారు చేయించిన ఆయన విగ్రహాన్ని గురువారం నాడు వరిగుంతం ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో గద్దె నిర్మించి అమర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న గౌడ్ జయంతి రోజు ఆగస్టు 18 న ఆవిష్కరించనున్నట్టు తెలిపారు.అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. అతని తరఫున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10,000 - 12,000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యకి సాక్ష్యం. పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు. శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో ముస్లింల పాలన అంతానికి పోరాడారు. 1687 - 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు



నిర్మించాడు. 1678 వరకు తాటికొండ, వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించిన చరిత్ర పాపన్న గౌడ్ దని పేర్కొన్నారు.

## విరివిగా కనిపిస్తున్న ఆరుద్ర పురుగులు

### ఆనందం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

### రసాయనాల పిచికారీతో కనుమరుగు

### సంరక్షణ చర్యలు చేపట్టాలంటున్న నిపుణులు

**తొగుట జూన్27( ప్రజా జ్యోతి ):** చూడగానే ముద్దొచ్చే రూపం.. ఎర్రని తివాచీ సున్నితత్వం.. ముట్టుకుంటే మాసిపోతాయేమోననిపించే అందం.. దానికి తోడు



ఆపన్నహస్తాన్ని అందించడంలో వీటికి సాటేదీ లేదనడం లో అతిశయోక్తి లేదు.. అవేంటబ్బా అని ఆలోచిస్తున్నారా? అవేనండీ.. మన రైతునేస్తాలైన ఆరుద్ర పురుగులు.. వానలు ప్రారంభం కావడంతో ఈ పురుగులు దర్శనమిచ్చాయి. దీంతో రైతు ల ముఖాల్లో ఆనందం వ్యక్తమవుతున్నది. కాలం కలిసొచ్చినట్లేనని, పంటలు బాగా పండుతాయని సంబురపడిపోతున్నారు.కీటక జాతికి చెందిన ఆరుద్ర పురుగులను 'మినుగులు', 'ఆరుద్ర పువ్వులు' అని పిలుస్తారు. కీటకాలను చూస్తేనే ఆమడదూరం పారిపోయేవారు సై తం వీటిని పట్టుకోకమానరు. తొలకరి వర్షాల అనంతరం రోహిణి కార్తీ మృగశిర కార్తి అనంతరం వచ్చే కార్తె ఆరుద్ర కార్తె.. ఈ కార్తె రాగానే ఆరుద్ర పురుగులు రైతులను మురిపింపజేస్తున్నాయి. వీటికి, రైతులకు అవినాభావ సంబం ధం ఉంది. మినుగు లు విరివిగా కనిపిస్తే ఆ ఏడాదంతా స మృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయన్న నమ్మకం అన్నదాతల్లో ఉన్నది. అందుకే నాటి నుంచి నేటి వరకు ఆరుద్ర పువ్వుల ఆగమనాన్ని రైతులు శుభపరిణామంగా భావిస్తారు.

రైతుకు మేలు చేసే ఆరుద్ర

అందానికే కాదు.. ఆపన్న హస్తాన్ని అందించడంలో తనకు సాటి మరెవరూ లేరని ఆరుద్ర మురిసిపోతుంది. తొలకరి దుక్కుల్లో పంటనాశన కీటకాలను ఈ మినుగులు నాశనం చేస్తాయి. పంటను నాశనం చేసే కీటకాలతోపాటు వాటి గుడ్లను సైతం ఇవి తినేయడంతో మొక్కలు బలంగా ఎదిగి పంట దిగుబడి ఎక్కువగా వస్తుంది. అన్నదాతకు తెలియకుండానే ఆయన కష్టాలను పాలుపంచుకుంటూ పంటను కాపాడుతుంది.

కనుమరుగవుతున్న ఆరుద్ర

మనిషి స్వార్థం కోసం విచ్చలవిడిగా ఎరువులు, రసాయనాలను వాడుతూ పుడమి తల్లిని కాలుష్యం చేస్తున్నా రు. దీంతో రైతులకు ఎంతో మేలు చేసే కీటక జాతి అంతరించి పోతున్నది. అందులో ఒకటి ఆరుద్ర పురుగు. కొన్ని ప్రాంతాల్లో ఈ పురుగులకు ఎక్కువ డిమాండ్ ఉండడంతో వాటిని సేకరించి విక్రయించిన ఘటనలూ ఉన్నాయి. ఈ పురుగులను 2017, 18 సంవత్సరాల్లో ఇతర దేశాలకు స్మగ్లింగ్ చేశారన్న వార్తలొచ్చాయి. రైతులకు లాభసాటి పం టలను అందించడంలో తోడుండే ఆరుద్ర పురుగులను కా పాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

**కొమురవెల్లి,జూన్ 27,(ప్రజాజ్యోతి)** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జూన్ 30న జులై 1 తేదీన మండల కేంద్రంలో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులకు జిల్లాలోని పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని ప్రస్తుత రాజకీయ నాయకులు సేవాభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. సిపిఎం పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం నిర్వహిస్తుందని జిల్లాలో అనేక ఉద్యమాలు నిర్వహించి పలు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేసిందని గుర్తు చేశారు



మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్ కృష్ణారెడ్డి అత్తిని శారద అరుణ్ కుమార్ మండల కమిటీ సభ్యులు తాడూరు మల్లేశం తేలు ఇస్తారి, బక్కెల్లి బాలకిషన్ ఆరుట్ల రవీందర్ కానుగుల రాజు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**బషీరాబాద్ మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జెండా ఆవిష్కరణ చేయాలి**

**జూలై 7న వరంగల్ లో జరిగే 30 సంవత్సరాల ఆవిర్భావ సభను , ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయండి.**

**ఎమ్మార్పీఎస్ బషీరాబాద్ మండల సమావేశం**

**ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రకాష్ మాదిగ**

**ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు బి. కృష్ణ మాదిగ**

**బషీరాబాద్ జూన్ 27 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండల కేంద్రంలో గురువారంరోజు ఎమ్మార్పీఎస్ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది



వ్యవస్థాపకఅధ్యక్షుడు మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు బషీరాబాద్ మండలసమావేశంఎమ్మార్పీఎస్ ,ఎంఎస్ పి, ముఖ్య నాయకుల సమావేశంఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు బి.కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించచరు

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ హాజరై మాట్లాడుతూ వచ్చే నెల జూలై 7న జరుగు ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ సందర్భంగా బషీరాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామల్లో జండా ఆవిష్కరణ జరిగేలా మండల అధ్యక్షులు కీలక పాత్ర పోషించాలని తెలిపారు.సమాజ శ్రేయస్సుకోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటాన్ని గ్రామస్థాయిలో తీసుకెళ్లాలి ముఖ్యంగా రిజర్వేషన్ల వర్గీకరణ కల సహకారం అవుతున్న తరుణంలో అందరికీ సమావేశాన్ని చేరవేయండి అదేవిధంగా జులై 7న వరంగల్ లో జరిగే మాదిగల ఆత్మకూరు కవాతు కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని ముఖ్యంగా వరంగల్లో జరగబోయే మాదిగల ఆత్మగౌరవ కవాతు కు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు అధిక సంఖ్యలో గ్రామీణ ప్రాంతం నుంచి తరలి వెళ్లాలని ప్రతి ఒక్కరిని ఎంఆర్పిఎస్ నాయకత్వం సిద్ధం చేయాలని నాయకులకు ప్రకాష్ మాదిగ సూచించారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు బి. కృష్ణ మాదిగ. బషీరాబాద్ మండల్ ఉపాధ్యక్షుడు దప్పు బసప్ప మాదిగ బషీరాబాద్ మండల కార్యదర్శి శీను మాదిగ ఘన్న మాదిగ భీమ్సప్ప మాదిగ సీనియర్ నాయకులు రమేష్ మాదిగ మహేష్ తదితరులు పాల్గోన్నారు.

### గడిసింగాపూర్ లో బైకు ఢీకొని వ్యక్తి మృతి.

పరిగి, జూన్ 27 : (ప్రజా జ్యోతి)

బైకు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొడంగల్ మండలం సంగాయి పల్లి గ్రామానికి చెందిన మల్లప్ప తన కొడుకు అశోక్, కూతురు మంజుల తో సహా గడిసింగాపూర్ గ్రామంలో హైదరాబాద్ గోషామాల్ కు చెందిన పురుషోత్తం రావు



సంబంధించిన మామిడి తోటలో వ్యవసాయ కూలి పని చేస్తూ జీవితం గడిపేవారు. గురువారం ఉదయం 11:30 ప్రాంతంలో మల్లప్ప బీడీలు కొనుక్కోవడానికి అని చెప్పి గడిసింగాపూర్ గ్రామానికి వెళ్లి బీడీలు తీసుకోని తిరిగి తోటకు వెళ్తుండగా పరిగి నుండి కొడంగల్ వైపు వెళ్తున్న బైకు యూనికాన్ టి ఆర్ టి జి (09 డి టి ఆర్ 7786) వాహనదారుడు అతి వేగంతో జాగ్రత్తగా వాహనం నడుపుతూ మల్లప్పను ఢీకొనగా అతడు ముందు వెళ్తున్న ఆటో క్రింద పడగా తలకి తీవ్ర గాయాలు కావడం సంఘటన స్థలంలో నే మృతి చెందినట్లు ఫోన్ ద్వారా స్థానికుల మృతుడి కుటుంబ సభ్యులకు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్ ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## విద్యార్థుల సంఖ్యకు సరిపడా మరుగుదొడ్లు ఉండాలి

### –నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 27 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు సరిపడా మరుగు దొడ్లు ఉండాలని, తాగునీటి వసతి కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ఏ ఏ పనులు చేపట్టారు ఇంకా





ఏం పనులు చేయాల్సి ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 560 మంది విద్యార్థులు ఉన్నారని తెలుసుకున్న ఆమె వారి సంఖ్యకు సరిపడా మరుగుదొడ్లు,తాగునీటి వసతి కల్పించాలని ఆదేశించారు. పాఠశాలలోని పలు తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. గురువారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏం తిన్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అందరికీ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు వచ్చాయా అని అడిగారు.

ఇంకా కొంతమందికి యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందలేదని విద్యార్థుల ద్వారా తెలుసుకున్న కలెక్టర్ వెంటనే, ఆయా విద్యార్థులకు యూనిఫాంలు పాఠ్యపుస్తకాలు అందజేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలలోని పదో తరగతి గదిలోకి వెళ్ళి విద్యారులతో మాట్లాడారు. పదో తరగతి లో 10 జీపీఏ ఎంతమంది సాధిస్తారని విద్యార్థులను అడిగారు. మీకు అవసరమైన వసతి సౌకర్యాలను, విద్యా ప్రమాణాలను పెంచేందుకు తాము కృషి చేస్తామని, డిసెంబర్ వరకు సిలబస్ కూడా పూర్తి అవుతుందని, చివరగా కష్టపడి పరీక్షలు రాసి 10 జిపిఏ సాధించాల్సింది మీరే అని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఆమె సంగం బండ రోడ్ మార్గంలో ని కస్తూర్బా విద్యాలయాన్ని పరిశీలించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయని అక్కడి ఎస్.ఓ ను అడిగి తెలుసుకున్నారు. ఆ పాఠశాలలోని 6, 8, 9, వ తరగతి తో పాటు ఇంటర్ సెకండియర్ విద్యార్థులతో మాట్లాడి, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని అందరికీ అల్ ది బెస్ట్ చెప్పారు. ఆ పాఠశాల ప్రహరిని పరిశీలించారు. పాఠశాల ఆవరణలో వివిధ రకాల పూల, పండ్ల మొక్కలు పెంచాలని, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఈ కస్తూర్బా పాఠశాలను ఒక మాడల్ గా మార్చాలని అక్కడి ఎస్ ఓ ను సూచించారు. కాగా అంతకు ముందు కలెక్టర్ మండలంలోని ఉప్పర్ పల్లి ప్రాథమిక పాఠశాలను పరిశీలించి కొత్తగా చెప్పట్టిన నిర్మాణ పనుల గురించి తెలుసుకున్నారు. ఆ పాఠశాలలోనూ విద్యార్థులకు యూనిఫాంలు నేటికీ పంపిణీ చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే యూనిఫాంలు అందజేయాలని ఆదేశించారు. ఆ పాఠశాలకు చెందిన ఒకటో తరగతి నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు కలెక్టర్ పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఆయా కార్యక్రమాలలో పి ఆర్ ఈ ఈ హీర్యా నాయక్, సెక్టోరల్ ఆఫీసర్ శ్రీనివాస్, మక్తల్ తహశీల్దారు సువర్ణ రాజు,మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రంగారెడ్డిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ

–గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పు చేసిన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

–ఆగస్టు 15 తేదీ లోపు రైతుల రుణమాఫీ.

–ఆగస్టు 15 తర్వాత మరికొన్ని సంక్షేమ పథకాలు వస్తాయి.

–గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిలో ఎక్కువ ముందంజ.

–నవాబుపేట్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామిన భీమ్ భారత్, కాలే యాదయ్య చేతుల మీదుగా పంపిణీ.

–కొద్ది నిమిషాలు చెక్కుల పంపిణీలో ఏర్పడిన గందరగోళం.

**నవాబుపేట్ 27 (ప్రజా జ్యోతి)** నవాబుపేట్ మండల కేంద్రంలో గురువారం లక్ష్మారెడ్డి గార్డెన్ లో కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కులను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ బీమ్ భారత్, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మీదుగా87 చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. చెక్కుల పంపిణీ కన్నా ముందు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రోటోకాల్ పాటించాలని సభలో తెలపడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారితీస్తుంటే స్పీకర్ ప్రసాద్ కుమార్ స్పందించి ఇరువర్గాలకు సముదాయించడం జరిగింది.సభను ఉద్దేశించి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ..... గత ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో 7 లక్షల కోట్ల అప్పు చేసి విచ్చలవిడిగా ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. మన సీఎం రేవంత్ రెడ్డి ఆ నష్టాన్ని భరిస్తూ ఆర్థికంగా దివాలా తీసిన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో గత ప్రభుత్వము కంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అధికారులకు గత ప్రభుత్వంలో జీతాలు ఇవ్వడానికి కూడా వెనక ముందు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక సమయానుకూలంగా వారికి వేతనం చెల్లించడం జరుగుతుంది కాబట్టి డైనమిక్ లీడర్ సీఎం రేవంత్ రెడ్డి ఉన్నంతవరకు రైతులకు సంక్షేమ పథకాలు సకాలంలో వచ్చే విధంగా సిద్ధపాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీల హామీలతో పాటు మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి సంక్షేమ పథకాలు కూడా వస్తాయని ఆగస్టు నెలలో 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని అలాగే గృహినిలు మహిళలకు 2500, పెన్షన్లు కూడా ఒక్కింటిలో భార్యాభర్తలకు ఇరువురికీ ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి కోట్ల రూపాయలు మన కాంగ్రెస్ ప్రభుత్వం బరిస్తుందని తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో నిరుద్యోగుల కోసం కంపెనీలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకుంటున్నారని ఆయన తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే కాల యాదయ్య మాట్లాడుతూ..... 60 సంవత్సరాల నుంచి ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి పోయాయి



కానీ ఇంటింటికి నీళ్లు కళ్యాణ లక్ష్మి తీసుకువచ్చిన ఘనత అని తెలిపారు. 29 రాష్ట్రాలలో ఎక్కడలేని పథకాలు మన రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. చించల్పేట్, పులుసు మామిడి, గన్నారం గ్రామాల మధ్యలో ప్రభుత్వ భూమి 550 ఎకరాలు ఉందని ఇస్తలని కంపెనీల ద్వారా అభివృద్ధి చేయాలని కోరారు. ఆలూరు పరిసర ప్రాంతాలలో 1200 ఎకరాల భూమిలో ఎలక్ట్రానిక్ బస్సులు బట్టల కంపెనీలు కావాలని తెలిపారు.అంటే ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్డీవో వాసు చంద్ర, నవాబు పేట్ తహసీల్దార్ జయరాం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ప్రభావతి ఆనందం, నవపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, బూత్ అధ్యక్షులు మధు–సూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పోలీస్ రామ్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్, టి రాజు, శ్యామ్,సుదర్శన్, సదానందం, సుదర్శన్, ఎం శామయ్య, ఆయా పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధన చేయాలి

**– వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 27(ప్రజా జ్యోతి): ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు విద్యా బోధనా చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము జిల్లాలో మున్సిపాల్టి పరిదిలో ఉండే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శివారెడ్డి పెట్, యు పి ఎస్ ఉర్దూ మీడియం స్కూల్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యెన్నె పల్లి, అంగన్వాడి కేంద్రం -1, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వికారాబాద్, ఎం పి పి ఎస్ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు బాగుండి, సరిఅయిన విద్యా బోధనా ఉంటేనే పిల్లలు బాగా చదువుకోగలుగుతారని అన్నారు. అంగన్వాడి కేంద్రము ప్రాథమిక పాఠశాలల నుండి పిల్లలకు ఇంగ్లీష్ లో రాయడం, చదవడం నేర్పించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రము పిల్లలతో ఇంగ్లీష్ పోయమ్స్, ఎబి సి డి లు చదివించారు. పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు



అందజేశారు. అన్ని స్కూల్స్ లో అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద చేపట్టిన పనులను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద చేపట్టిన పనులకు ఇప్పటి వరకు వచ్చిన బడ్జెట్ లో చేసిన పనులను పరిశీలించారు. బడ్జెట్ ఎంత వచ్చింది, ఏమేమి పనులు చేశారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనలో భాగంగా పాఠశాలలో చేపట్టిన త్రాగునీరు, టాయిలెట్స్, మైనర్ మేజర్ రిపేర్లు, బాలికల కోసం టాయిలెట్స్, విద్యుద్దీకరణ పనులు ఇప్పటివరకు ఎన్ని పూర్తయినవి, ఇంకా ఎన్ని చేపట్టవలసి ఉన్నవి, ఇప్పటి వరకు ఎన్ని పనులు పూర్తి చేశారు , ఇంకా చేయాల్సిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ క్లాసు రూమ్స్, టాయిలెట్స్, రన్నింగ్ వాటర్ , కిచెన్ షెడ్, త్రాగునీరు , ఎలక్ట్రిసిటీ, పాన్స్ , లైట్స్ అన్నింటిని పరిశీలించారు. మిషన్ భగీరత వాటర్ సప్లయ్ పైపు లైన్లను పరిశీలించారు. ప్రతిఒక స్కూల్ బిల్డింగ్ ల పై బాగం లో నీరు నిలువ కుండ చర్యలు తీసుకోవాలని, ఉన్న పేమెంటు లోనే ఇంకా చేయాల్సిన పనులను పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ తో పాటు మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ , మండల విద్యాదికారి బాబు సింగ్, పాఠశాలల ప్రదనోపాద్యాయులు అనంత రెడ్డి, యునూష్ , శ్రీశైలం, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ

**ఖైరతాబాద్,జూన్27(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్ధులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి ఆకాంక్షించారు.



ఖైరతాబాద్ నియోజకవర్గంలోని హిమాయత్ నగర్ డివిజన్ స్ట్రీట్ నెంబర్ 14లో గల పిఆర్ విద్యాలయ ప్రభుత్వ పాఠశాలలో గురువారం పిజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలను టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజాత, అధ్యాపకుల తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముజ్జులాల, ఖైరతాబాద్ నియోజకవర్గం మైనార్టీ చైర్మన్, దిలీప్ రాజ్ రెడ్డి, జావిద్, కమల, ఫారుక్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పారదర్శకత్వే అత్యంత ప్రామాణిక్యం

**ఆసుపత్రి అభివృద్ధికి తన నిధుల ద్వారా 50 లక్షల రూపాయలు ,**
**ఇకపై ప్రతి రెండు నెలలకు ఒకసారి సమీక్ష,**
**రైతుల పట్ల గౌరవంగా వ్యవహరించాలి,**
**తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రజా జ్యోతి జూన్ 27,**
ప్రజల సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు గౌరవంతమైన పాలన అందించేందుకు అధికారులు జవాబుదారితనంగా పనిచేయాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు






అన్నారు.గురువారం నాగర్ కర్నూలు జిల్లా ఐడిఓసి సమావేశం మందిరంలో జిల్లా అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన శాసనమండలి సభ్యులు కూచూకుళ్ల దామోదర్ రెడ్డి, గోరేటి వెంకన్న, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి లతో కలిసి నీటిపారుదల, రెవిన్యూ, వైద్య ఆరోగ్య, మెడికల్ కళాశాల, విద్యుత్, పౌరసరఫరాలు, మిషన్ భగీరథ శాఖలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.... ప్రభుత్వ అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ వ్యవస్థల పై నమ్మకం కలిగేలా అధికారుల చర్యలు ఉండాలని మంత్రి సూచించారు.ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ సమస్యలపై ప్రజలకు అధికారులు గౌరవిస్తూనే వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంటుందని ఆయన చెప్పారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంతో పని లేకుండానే ప్రతి ఒక్కరికి కావలసిన సమాచారాన్ని అందించాలన్నారు.

ఇది ప్రజా ప్రభుత్వమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఇందిరమ్మ పాలన అందించాలని కృత నిక్షయంతో ప్రభుత్వం పని చేస్తుందని, అధికారులు అదేవిధంగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని రైతులందరికీ సాగునీరు అందించేందుకు జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలకు ఎల్లప్పుడూ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. జిల్లా అభివృద్ధికి నిధులకు ఎలాంటి కొదవలేదని, ఆయా శాఖల అధికారులు తమ శాఖల్లో అభివృద్ధి పనుల పురోగతిలో వేగం పెంచాలన్నారు.ముందుగా ఆయన నీటిపారుదల శాఖ పై సమీక్షించారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు కావలసిన భూసేకరణ పనులను అధికారులు వెంటనే పూర్తి చేయాలని అందుకు అనుగుణంగా రానున్న రానున్న ఆరు మాసాల్లో ప్రాజెక్టును పూర్తిచేసి ఆయకట్టు పరిధిలోని ప్రతి ఎకరానికి నీరు అందించేలా అధికారులు కృషి చేయాలన్నారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఇప్పటికే ఇప్పటికే అధిక భాగంపనులు పూర్తయినందున మిగిలిపోయిన పనులు పూర్తి చేసేందుకు ఆయకట్టు పరిధిలోని ప్రతి రైతు పొలానికి నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల కాలువల్లో జనుము, చెత్త తొలగించేందుకు ఇంజనీరింగ్ అధికారులతో కావలసిన ఎస్టిమేషన్ నివేదికలను రూపొందించాలన్నారు.ప్రభుత్వ ఆస్తులు, భూములను కాపాడేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసుల నమోదు తో పాటు నష్టాన్ని రికవరీ చేయాలని మంత్రి రెవెన్యూ అధికారులకు సూచించారు.ధరణి సమస్యల పరిష్కారానికై ప్రతి గ్రామంలోని రైతుల నుండి వివరాలను స్వీకరించేందుకు ప్రత్యేక ప్రొఫార్మాలను రూపొందించి, భూ యజమాని పేరు, భూమి అతనికి ఎలా వచ్చింది పూర్తిస్థాయి వివరాలను నమోదు చేసి ధరణి సమస్యల పరిష్కారానికి నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్రానికి ఓ రోల్ మోడల్ గా నిలిచేలా ధరణి సమస్యల పరిష్కారం జరగాలన్నారు.అధికారులు ప్రజలకు చిత్తశుద్ధితో జవాబుదారితనంగా పనిచేసే వారికి రెండు చేతులు జోడించి నమస్కరిస్తామని, అందుకు అనుగుణంగా పనిచేసే అధికారులకు అదే స్థాయిలో కఠిన చర్యలు ఉంటాయని మంత్రి ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు.వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి తన నిధులనుండి 50 లక్షల రూపాయలను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో కావలసిన మౌలిక సదు-పాయాలతో పాటు సిబ్బంది వసతులకు కావలసిన పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. సమాజంలో అన్ని వృత్తుల కంటే వైద్య వృత్తి గొప్ప దన్నారు. ప్రతి ఒక్క డాక్టర్ సేవా భావంతో ముందుకు వచ్చి పేదలను ఆదుకోవాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించి, డాక్టర్లు మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. మెడికల్ కాలేజీకి జిల్లా ఆసుపత్రికి మిషన్ భగీరథ కనెక్షన్ ఇచ్చి నీటిని అందించాలని మిషన్ భగీరథ అధికారులను మంత్రి ఆదేశించారు.

శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతిరోజు తనకు వద్దకు వచ్చే 100 మంది రైతుల్లో ఎక్కువమంది ధరణి సమస్యలపైనే వస్తున్నారని, ధరణి సమస్యలపై వచ్చే రైతులకు తహసిల్దార్లు రైతులతో దురుసుగా ప్రవర్తించకుండా వారి సమస్యపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. బిజినపల్లి మండలం లోని ఎన్నికల ముందు హడావిడిగా మార్కండేయ ఎత్తిపోత పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభించిందని, ఏడు నెలల గడిచిన ఇంతవరకు ఎలాంటి పురోగతి లేకపోవడం ఏంటని ప్రశ్నించారు.ఇంతకు ఆ ప్రాజెక్టు పనులు జరుగుతాయా జరగవాని అధికారులను ఆయన ప్రశ్నించారు.అధికారులు తమ శాఖల పురోగతి అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేలతో సంబంధిత సమస్యలపై చర్చిస్తే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని సూచించారు.

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. మంత్రివర్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు సూచనలు చేసిన విధంగా ప్రజలకు మెరుగైన పాలన అందించే విధంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేయాల్సి ఉంటుందన్నారు.ముఖ్యంగా తాహసిల్దార్లు రానున్న వారం రోజుల్లో పెండింగ్ ధరణీ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ధరణి ఫిర్యాదుల పరిష్కారం కోసం రాత్రి 9 గంటకు ప్రతిరోజు టెలికాన్ కాన్ఫరెన్స్ నిర్వహించడంతోపాటు ఆకస్మిక తనిఖీలు ఉంటాయని, నిర్లక్ష్యం వహించే తాహసిల్దార్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ..మహాత్మ గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా విడుదల అయ్యే ప్రతి నీటిని జిల్లాకు రైతాంగానికి వినియోగించాలంటే ప్రతి నియోజకవర్గంలో ఐదు టీఎంసీల నేటి నిలువల కోసం ఒక రిజర్వాయర్లు, డిస్ట్రిబ్యూషన్ కెనాన్లు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ నుండి కృష్ణానది నుండి ఎత్తిపోసిన నీరు మళ్లీ కృష్ణా నదిలోకే వెళుతుందని తద్వారా విద్యుత్ ఖర్చు వృధా అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని సేవ్ గవర్నమెంట్ ల్యాండ్స్ అనే నినాదంతో విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్న నిజమైన వారికే పోడు భూముల సమస్యలను పరిష్కరించాలన్నారు. తన నియోజకవర్గంలో కొత్తగా సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని కోరారు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ....కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకు నష్టపరిహారం అందలేదని, ప్రతిరోజు రైతులు తనతో వాగ్వివాదం చేస్తున్నారని, రైతులకు నష్టపరిహారం అందేలా అధికారులు పరిష్కారాన్ని త్వరతిగతన చర్యలు చేపట్టాలన్నారు. ధరణిలో కొంతమంది పట్టా రైతుల భూములు ఇళ్ల స్థలాలుగా చూపిస్తున్నాయని, వాటిని రెవెన్యూ అధికారులు సరి చేయాలని చూపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజాప్రతినిధులతో చర్చించి అభివృద్ధి పలాలను ప్రజలకు చేరేలా అధికారుల కృషి ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ...నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలో మొన్న గాలివానకు 200 కు పైగా విద్యుత్ స్తంభాలు ధ్వంసం అయ్యాయని, వెంటనే వాటిని పునరుద్ధరించాలన్నారు. కొంతమంది ఎఈలు ప్రజా ప్రతినిధులు చెప్తే వినాలని ధోరణిలో ఉన్నారని, ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసికట్టుగా పనిచేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందనే విషయాన్ని గ్రహించాలని ఆయన సూచించారు. ధరణి, రెవిన్యూ సమస్యలపై వచ్చే రైతులకు తహసిల్దార్లు వినయంతో వారికి సమాధానం చెప్పి పని అవుతుందో లేదో అనే విషయాన్ని తెలియజేయాలన్నారు. రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కే సీతారామారావు, చీర్ల శ్రీనివాసులు, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీమా రంగంలో నెంబర్ వన్ సంస్థ ఎల్ఐసి

### – షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిలకు ఘన సన్మానం

**నందిగామ, జూన్ 27(ప్రజాజ్యోతి):**
ప్రజల్లో చైతన్యం తెచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న ఎల్ఐసి బీమా రంగంలో నెంబర్ వన్ గా నిలిచిందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి లు పేర్కొన్నారు. ఎల్ఐసి జడ్చర్ల



శాఖ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ జగన్నాథం ఆధ్వర్యంలో గురువారం షాద్ నగర్ లో ఎమ్మెల్యే శంకర్ ను, నందిగామ మండలం మొదల్ల గుడిలో నవీన్ కుమార్ రెడ్డి లను ఘనంగా సన్మానించి జీవిత బీమా చేస్తున్న సేవలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ తాము చిన్నప్పటినుంచి చూస్తున్నామని ఎల్ఐసి ప్రజల్లో ఆర్థిక క్రమశిక్షణను నేర్పిస్తున్నదని, కుల మతాలకు అతీతంగా పొదుపు చేయిస్తూ... ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసాను కల్పిస్తున్నదని, ఎల్ఐసి చేస్తున్న సేవలను కొనియాడారు. దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులకు కూడా బీమా రక్షణ కల్పించడం అభినందనీయమన్నారు. దురదృష్టవశాత్తు పాలసీదారుడు మరణిస్తే ఆ కుటుంబానికి ఎల్ఐసి ఆర్థిక భరోసాను ఇస్తున్నదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 60 ఏళ్ల లోపు రైతులందరికీ ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని కల్పిస్తూ, రైతు మరణిస్తే వారం పది రోజుల్లోనే ఎలాంటి విచారణ చేయకుండా బీమా సొమ్మును నామినీకి ఇస్తున్న ఏకైక సంస్థ ఎల్ఐసి అని తెలిపారు. ఎల్ఐసి సేవలను మరింతగా విస్తరించడానికి తమ వంతు కృషి చేస్తామని ఇరువురు నేతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్ రావు, ఏబీఎం రవీంద్ర నాయక్, డిఓ సుబ్రహ్మణ్యం, లియాఫీ షాద్ నగర్ శాటిలైట్ బ్రాంచ్ ముఖ్య సలహాదారుడు ఎల్ మోహన్ రెడ్డి, అధ్యక్షుడు కే రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి డి రాజు గౌడ్, కోశాధికారి సాయి రెడ్డి, ఏజెంట్లు సత్యనారాయణ, యాదయ్య, వెంకట రంగారెడ్డి లు పాల్గొన్నారు.

## మాదిగ జర్నలిస్టు ఫోరం మేడ్చల్ జిల్లా కన్వీనర్ గా జోగు వెంకట్

**కుత్బుల్లాపూర్ జూన్ 27(ప్రజా జ్యోతి )**
తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ గా కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన జోగు వెంకట్ నియామకం అయ్యారు. బుధవారం కంటోన్మెంట్లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాతీయ ఇంచార్జీ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ సుంచు అశోక్ మాదిగ ఎండబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఇన్ ఛార్జ్ సుంచు అశోక్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జూలై 7న వరంగల్ లో జరిగే “”మాదిగల కవాతు “”ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జోగు వెంకట్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు ఏబిసిడి వర్గీకరణ ఉద్యమంలో క్రియాశీలకంగా భాగస్వామ్యంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని, తన నియామకానికి సహకరించిన సంఘం జాతీయ రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రతినిధులు ఎర్ర యాకన్న, సి దశరథ్ మహంకాళి బిక్షపతి, బూడిద నరేందర్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాలల ఫీజులు నియంత్రించాలి

**నందిగామ, జూన్ 27(ప్రజాజ్యోతి):**
సింగపాగ జంగయ్య మాదిగ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో ప్రైవేట్ పాఠశాల ఫీజులు నియంత్రించాలని షాద్ నగర్ పట్టణ ప్రాంతంలో యువసత్తా వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ న్యాయమైన దీక్ష, సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజులు ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు.
తల్లిదండ్రులు పిల్లలు ఉన్నత చదువులు చదవాలని ప్రైవేట్ పాఠశాలని ఆశ్రయిస్తే వారి అవసరాన్ని ఆసరగా తీసుకొని ప్రవేట్ పాఠశాలలు చేస్తున్న డిమాండ్ మంచిది కాదన్నారు. షాద్ నగర్ ప్రవేట్ పాఠశాలలో ఉండే ఉపాధ్యాయులు ఒక్కసారి ఆలోచించాలి హైదరాబాద్ తరహా ఫీజులు వసూలు చేయొద్దని తెలిపారు. ఇరుకైనా గదులలో, గాలివచ్చే అవకాశం లేక ఆట స్థలాలు లేక ఒకవేల ఫీజులు ఆలస్యం ఐతే విద్యార్థిని అంటరాని వాడిగా బయట నిలబెట్టి అవమానించిడం, ప్రశ్నించడం చేతకాని తల్లి తండ్రులు,పిల్లల ప్రాణాలకు గ్యారంటీ లేదు. పదవ తరగతి ఫలితాలు వచ్చి ఎన్ని రోజులు అయినప్పటికీ ఇప్పటివరకు వాళ్లకు టీసీలు అందజేయలేదని వాపోయారు. కొద్ది రోజుల కిందట మేథ పాఠశాలలో జరిగిన విద్యుత్ షార్ట్ కొట్టడంతో ఆసుపత్రిలో ఉన్నాడు,
అతనికి సంబంధించిన విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే మేథ వంటి ప్రవేట్ పాఠశాల యాజమాన్యాలకు ఆ ద్దు అదుపు లేకుండా పోయిందని




సింగపాగ జంగయ్య మాదిగ అన్నారు ఈ దీక్ష కార్యక్రమంలో రిటైర్డ్ కమిషనర్ సాయి ప్రసాద్, పాలమాకుల్ సార వినయ్ కుమార్, ఆర్టిఏ యాక్ట్ జంగయ్య అడ్వకేట్, రహమతుద్దీన్ అడ్వకేట్, త్రివేది గిరిజన నాయకులు, సూర్య నాయక్ చెన్నగల అశోక్ ఎమ్మార్పీఎస్, బిఆర్ఎస్ యువ నాయకులు ప్రవీణ్, ఉదయ్, శ్రీకాంత్, ఇంద్ర, ఇంతియాజ్, రవితేజ, రాజు, యువసత్తా ప్రధాన కార్యదర్శి మాధవాచారి, కందివనం నవీన్ కుమార్,సిద్దు గౌడ్, రాములు గౌడ్, రమేష్, అభినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి గ్రామర్ హై స్కూల్ డైరెక్టర్ జన్మదిన వేడుకలు

### – 10 జిపిఏ సాధించిన విద్యార్థికి పదివేలు ఆర్థిక సాయం అందించిన డైరెక్టర్ స్వరూప్ రెడ్డి

**చేవెళ్ల జూన్ 27(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల మండల కేంద్రంలో శ్రీ సత్య సాయి గ్రామర్ హై స్కూల్ డైరెక్టర్ స్వరూప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ స్నేహలత విద్యార్థులు ఉ






పాధ్యాయులతో కలిసి పుట్టినరోజు వేడుకలను నిర్వహించి కేక్ కట్ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ స్నేహలత మాట్లాడుతూ... 2018-19 సంవత్సరం నుండి శ్రీ సత్య సాయి గ్రామర్ హై స్కూల్ ద్వారా చేవెళ్ల ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్నామన్నారు. స్కూల్ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోని 8 మంది విద్యార్థులు 10 జిపిఎస్ సాధించి పాఠశాలను మండలంలో మొదటి స్థానంలో నిలిచేల చేసిన ఘనత డైరెక్టర్ స్వరూప్ రెడ్డిది అని అన్నారు. పదో తరగతిలో 10/10 జిపిఏ సాధించిన విద్యార్థికి పదివేల రూపాయలు అందించి తన గొప్ప మనసును చాటుకున్నారన్నారు. విద్యార్థులను తెలుగు సాహిత్యం వైపు ముందుకు నడిపేందుకు తన వంతు పాత్రను నిర్వహిస్తూ అంకురం సత్య కిరణాలు లాంటి పుస్తకాలకు దాతగా వ్యవహరిస్తున్నారని ప్రతి కవిని ఘనంగా సత్కరించి తన ఔదార్యాన్ని చాటుతున్నారన్నారు. విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహించే పాఠశాల డైరెక్టర్ స్వరూప్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను పాఠశాల స్టాఫ్ మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ప్రిన్సిపల్ అన్నారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని భగవంతుని ప్రార్థించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో మహేందర్, శివరాం పిఈటిలు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అందిల కుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి, జూన్27 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినజై బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అందెల కుమార్ యాదవ్.
ఈరోజు జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని అందెల కుమార్ యాదవ్ బ్రదర్స్ యూత్ అసోసియేషన్ కార్యవర్గ ముఅందెల కిరణ్ యాదవ్,విజయ్ రాజు,కే విజయ్ యాదవ్,సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా ఉపేందర్ రెడ్డి ని సన్మానించడం,నూతనంగా ట్రాన్స్ఫర్ అయి డ్యూటీ జాయినయిన జోనల్ కమిషనర్ ని కలిసి శేరిలింగంపల్లి సమస్యలను సంక్షేమ విషయాల గురించి చర్చించడం కూడా జరిగింది. శేరిలింగంపల్లి హైటెక్ సిటీ అయినను కొన్ని పేద బస్తీలు,లంబాడి తండాలు పేదలు నివసించే మురికివాడలు కూడా ఉన్న ప్రదేశం హైటెక్ సిటీ, , మాదాపూర్ కొండాపూర్ దుర్గం చెరువు లాంటి ధనిక ప్రాంతాలు కూడా ఉన్న ను పేదల బస్తీలు కూడా ఉన్నాయి. ఇక్కడ యూత్ గురించి పీజేఆర్ స్టేడియం ఉందని సరి అయిన సదుపాయాలు కల్పించి క్రీడలు యోగా,స్పోర్ట్స్ వాలీబాల్ బ్యాట్మెంటన్ ఫుట్బాల్ లాంటి గేమ్స్ యూత్ కొరకు ప్రోత్సహించాలని ఉపేందర్ రెడ్డి జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకొని పోవడం జరిగింది. లైబ్రరీ ఫెసిలిటీ లేక యువత కొంతమంది అసౌకర్యానికి గురి అవుతున్న మాట నిజం అందుకని దయచేసి తారానగర్ లైబ్రరీ పునరుద్ధరించాలని పాత మున్సిపల్ ఆఫీస్ గ్రామపంచాయతీ ఆఫీస్ లో ఉన్న లైబ్రరీని అభివృద్ధి పరచాలని శేరిలింగంపల్లి అన్ని బస్తీలలో లైబ్రరీ ఫెసిలిటీ కల్పించాలని, యువతకు కోచింగ్ గురించి కొన్ని సౌకర్యాలు కూడా ప్రభుత్వం ద్వారా కల్పించాలని కోరడం జరిగింది. జోనల్ కమిషనర్ స్పందించి నాకు కొంత సమయం కావాలని స్టడీ చేసి ప్రజాసేవలో నిమగ్నమై అందరికీ సహాయం చేయటానికి ప్రయత్నిస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై బిసి ఐక్యవేదిక రాష్ట్ర యువత అధ్యక్షులు అందెల కుమార్ యాదవ్ తో పాటు బ్రదర్స్ అసోసియేషన్ కార్యవర్గం సంఘ సభ్యులు ఏ కిరణ్ యాదవ్ విజయ్ రాజు కె విజయ్ యూత్ సభ్యులు పాల్గొని మర్యాదపూర్వకంగా సన్మానించారు.



## పొందుర్తి ఎంపీటీసీ, రాజంపేట సొసైటీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



**రాజంపేట జూన్ 27 (ప్రజాజ్యోతి):-** రాజంపేట మండలం పొందుర్తి ఎంపీటీసీ బాలరాజు గౌడ్,రాజంపేట సొసైటీ డైరెక్టర్ శ్రీరామ్ సురేష్ లు గురువారం బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీటీసీ, సొసైటీ డైరెక్టర్లకు షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పథకాలన్ని అమలు చేస్తున్నందుకు, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ప్రకటించినందుకు, కాంగ్రెస్ పార్టీ వల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని, గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలకు ఆకర్షితులే పార్టీలో చేరుతున్నారని షబ్బీర్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్,రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాదవరెడ్డి,యూత్ అధ్యక్షులు కృష్ణారావు,నాగరాజు,ప్రవీణ్,బాలరాజు గౌడ్, బాబు, ప్రభాకర్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించిన

## మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి




**రాజంపేట జూన్ 27 (ప్రజా జ్యోతి ):-** ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామంలో స్థానిక యాదవ సంగంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ సభ్యులు, గ్రామ అధ్యక్షులతో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎలక్షన్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడం హర్షనీయమని , కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకంలో భాగంగా గృహజ్యోతి అర్హులను గ్రామంలో గుర్తించి వారికి మండల ఎంపీడీవో ఆఫీసులో దరఖాస్తు చేసుకునెల అవగాహన కల్పించాలని తెలిపారు. వచ్చే పథకాలు ఏదైనా గ్రామంలో ప్రతి కార్యకర్త ముందుండి అర్హులను గుర్తించి వారికి పథకాలు అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాశెట్టి శ్రీధర్, సెక్రటరీ సంజీవ రెడ్డి,బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బీరయ్య,ఎస్సి సెల్ అధ్యక్షుడు సహాదేవ్, సలహాదారులు, రాజు,ాయిలు, మండల యూత్ ఉపాధ్యక్షులు బాల్ రాజ్, జనరల్ సెక్రటరీ ఎర్ర శ్రీకాంత్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

## బసన్నపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**రాజంపేట జూన్ 27 (ప్రజాజ్యోతి):-** రాజంపేట మండలం బసన్నపల్లి గ్రామంలో గురువారం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు, వికలాంగులకు ఈసీజీ,కంటి పరీక్షలు దంత, మూత్ర,రక్త పరీక్షలు, పలు పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. సొసైటీ ప్రతినిధి యోగ రామ్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గ్రామస్తులంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రామ-స్తులంత ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, వైద్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కల్కి సినిమా విడుదలతో ప్రభాస్ ఫాన్స్ సంబరాలు




**జమ్మికుంట, జూన్27( ప్రజా జ్యోతి):** ప్రభాస్ అభిమానుల ఎన్నో రోజుల నిరీక్షణకు తెరపడుతూ గురువారం ప్రభాస్ కల్కి సినిమా విడుదల సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని మురళి థియేటర్ వద్ద ప్రభాస్ అభిమానులు కేక్ కటింగ్ చేసి ప్రభాస్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు... అనంతరం టపాసులు పేల్చి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ సినిమా అభిమానుల ఆలోచనలకు మించి సినిమా పెద్ద విజయం సాధిస్తుందని అన్నారు...ఇలాంటి అద్భుతమైన చిత్రాన్ని ప్రభాస్ కి అందించిన దర్శకుడు నాగ్ అశ్విన్ కి, ప్రభాస్ కు అభిమానులు తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సినిమా కుటుంబం కథ చిత్రం అని, ప్రతి ఒక్కరు చూడదగ్గ సినిమా అనే వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శివాజీ, మండల ఉపాధ్యక్షులు రాంప్రసాద్ రెడ్డి, ఇల్లందకుంట అధ్యక్షులు అనిల్, రమేష్,సంపత్, లక్ష్మణ్, హరీష్,రవి, వంశీ,కిషోర్, వరుణ్,సుమన్, అజయ్, అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**నాగిరెడ్డిపేట్, జూన్ 27(ప్రజాజ్యోతి)** ఆర్థిక ఇబ్బందులతో ఊరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బంజారా తండా గ్రామంలో చోటుసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం బంజారా తండా గ్రామానికి చెందిన దారావత్ శంకర్ (50) ఎలాంటి జీవనాధారం లేక కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉండేవాడని అతడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈక్రమంలో ఎన్ని రోజులైనా మా బ్రతుకులు మారవని ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది గురువారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని భార్య సంత్యాలి తెలిపారని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

## పూసాలలో ఘనంగా ముదిరాజ్ కులస్తుల పెద్దమ్మ తల్లి బోనాలు



**సుల్తానాబాద్ జూన్ 27 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రం పూసాలలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలు గురువారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఇందులో భాగంగా ముదిరాజ్ కులస్తుల పెద్దమ్మ తల్లికి డప్పు చప్పుళ్ల, నడుమ బోనాలు శివసత్తుల పూనకాల మధ్య పురవీధుల గుండా అమ్మవారి ఆలయానికి చేరుకొని మొక్కులు సమర్పించారు,ఈ సందర్భంగా గుర్రాల మల్లేశం మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరూ పైన ఉండాలని ప్రతి ఏటా పెద్దమ్మతల్లికి బోనాల సమర్పించడం జరుగుతుంది తెలియజేశారు అలాగే ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి ప్రజలందరూ పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరారు,ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రెసిడెంట్ ,వైస్ ప్రెసిడెంట్ చొప్పరి శ్రీనివాస్,కార్యదర్శి కంకణాల సతీష్, పద్నాలుగవ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్,డైరెక్టర్లు సనవేణి లక్ష్మయ్య, కంకణాల కనకయ్య, భూత గడ్డ కనకయ్య, ఉస్తెం లక్ష్మీనారాయణ, కంకణాల శ్రీనివాస్, పోచవేణి రవి, మాజీ ఎంపీటీసీ కంకణాల ఆశాలు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ ప్రెసిడెంట్ ఉస్థె%శీ% రవి,సిద్ధ తిరుపతి పురం రమణ, గుర్రాల కిరణ్, మహిళలు యువతి యువకులు ముదిరాజ్ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలి

- టిడబ్ల్యూజేఎఫ్ హుజరాబాద్ నియోజకవర్గ కమిటీ



**జమ్మికుంట, జూన్27( ప్రజా జ్యోతి):**హుజరాబాద్ నియోజకవర్గం లోని వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న జర్నలిస్ట్ పిల్లలందరికీ ఫీజులో 100% రాయితీ కల్పించాలని నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహన్ అన్నారు. జమ్మికుంట, ఇల్లందకుంట, మండల విద్యాధికారి కార్యాలయంలో డివోఓ జారీ చేసిన కాపీని ఎంఈఓ ఆఫీస్ లో అందజేశారు. ఈ సందర్భంగా యోహన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వగా జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు 100% మానవతా దృక్పథంతో ఫీజు రాయితీ కల్పించాలని డి ఈ ఓ సర్కులర్ జారీ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలలో చదువుతున్న జర్నలిస్టు పిల్లలను మానవతా దృక్పథంతో ఫీజు తీసుకోకుండా విద్యానందించాలని జిల్లా విద్యాధికారి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటు వివిధ డివిజన్ లలో, మండల కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల విషయంపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పలు మండలాల ఎంఈఓ లకు ఆర్డర్ కాపీలను అందజేశారు. ఎటువంటి జీతభత్యాలు లేకుండా సమాజంలోని సమస్యలను అనునిత్యం ప్రభుత్వం చేరవేసే క్రమంలో జర్నలిస్టు ముందుంటారని, సమాజంలోని సమస్యలను అనునిత్యం ప్రభుత్వం చేరవేసే క్రమంలో జర్నలిస్టు ముందుంటారని, జర్నలిస్టులో పిల్లలపై సానుకూలంగా స్పందించిన జిల్లా విద్యాధికారి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ డివిజన్ అధ్యక్షుడు సౌడమల్ల యోహాన్ తో పాటు ఉపాధ్యక్షుడు ఏబుషి సంపత్, సహాయ కార్యదర్శి ఖాజా ఖాన్, దొడ్డ రాజేంద్రప్రసాద్, రవికృష్ణ రచ్చ, పెద్ది సంతోష్ పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## నెరవేరిన భాషా పండితుల కల



**నాగర్ కర్నూల్ (ప్రజాజ్యోతి) 27 జూన్:** గత 20 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న భాషా పండితుల పి ఈ టి 10479 కల కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని భాషా పండితులు ఆనందం వ్యక్తం చేసారు. గురువారం పదోన్నతితో కొత్త పాఠశాలలలో విధులు చేపట్టిన సందర్బంగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు బి ఇ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ని కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి,డీఈవో గోవిందరాజులు చేతుల మీదుగా పదోన్నతి ఉత్తర్వులను పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్,కొంగరి జానయ్యలు తీసుకున్నారు.

# జులై 1 నుంచి టిబిజికేఎస్ దశలవారిగా ఆందోళనలు

- సంపూర్ణ మద్దతు ప్రకటించిన బిఆర్ఎస్
- 9న ఖనిలో భారీ ధర్నా - హాజరుకానున్న కేటీఆర్
- టిబిజికేస్ అధ్యక్షులు రాజిరెడ్డి



**గోదావరిఖని , జూన్ 27 (ప్రజాజ్యోతి)** తెలంగాణలోని బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియకు వ్యతిరేకంగా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనుంది. టీబీజీకేఎస్ ఆందోళనలకు సంపూర్ణ సహకార అందిస్తామని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో కోల్ బెల్ట్ ఏరియా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, టీబీజీకేఎస్ రాష్ట్ర, డివిజన్ కమిటీల నాయకులతో అత్యున్నత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి,శ్రీనివాస్ గౌడ్,ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి,మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య, నడిపెల్లి దివాకర్ రావు,బాల్క సుమన్,కోరు కంటి చందర్, గండ్ర వెంకట రమణారెడ్డి, హరిప్రియ నాయక్,నారదాసు లక్ష్మణరావు, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ హాజరయ్యారు.తెలంగాణలోని బొగ్గు గనుల వేలం వల్ల సింగరేణి సంస్థ ఉనికికి పెను ప్రమాదం ఏర్పడిందని సమావేశం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.కాంగ్రెస్, బిజెపిలు కుమ్మక్కై సింగరేణి సంస్థను ప్రైవేటీకరించడానికి కుట్ర చేస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నట్లు మిర్యాల రాజిరెడ్డి చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పాత్ర శ్లాఘనీయమని కేటీఆర్ కొనియాడారని,బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి కార్మికుల పట్ల ఎంతో గౌరవం, ఆప్యాయత ప్రదర్శించేవాడని కేటీఆర్ గుర్తు చేసినట్లు పేర్కొన్నారు. సింగరేణినీ కాపాడుకోవడం ద్వారా తెలంగాణ అభివృద్ధికి, ప్రజల ఉపాధికి దోహదపడుతుందని కెసిఆర్ పలు సందర్భాలలో కొనియాడిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. సింగరేణి పరిరక్షణ, కార్మికుల ఉపాధి భద్రత కోసం ఎంతటి పోరాటానికైనా వెనకాడేది లేదని సమావేశం లో నిర్ణయం తీసుకున్నట్లు రాజిరెడ్డి వెల్లడించారు.జూలై 1 నుండి దశలవారీగా ఆందోళనలు చేపట్టనున్నట్లు మిరియాల రాజిరెడ్డి చెప్పారు. జూలై 1న నల్ల బ్యాడ్జీలు ధరించి గని అధికారులకు వినతిపత్రాలు అందజేస్తామని, జూలై 3న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలు చేయడం, జూలై 6న అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు ధర్నా చేస్తామని, జూలై 9న గోదావరిఖనిలో భారీ ధర్నా నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ ధర్నాలో కోల్ బెల్ట్ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, శాసనసభ్యులు, పార్టీ నాయకులు, సింగరేణి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనే కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు పాల్గొంటారని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ నాయకులు కాపు కృష్ణ, నూనె కొమరయ్య, మాదాసి రామమూర్తి, సురేందర్ రెడ్డి, పర్ల పల్లి రవి,బి.సంపత్ కుమార్, ఓ.రాజశేఖర్, వడ్డేపల్లి శంకర్, చల్లా రవీందర్ రెడ్డి, బేతి చంద్రయ్య, పింగళి సంపత్ రెడ్డి, చెల్పూరి సతీష్ తోపాటు 11 డివిజన్ల ఉపాధ్యక్షులు మల్రాజు శ్రీనివాసరావు, మేడిపల్లి సంపత్, పేట్టం లక్ష్మణ్, సంపత్ రెడ్డి, బడితల సమ్మయ్య ,నాగెల్లి వెంకట్, గడప రాజయ్య, శ్రీనివాసరావు, జాఫర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# వచ్చే డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీల భర్తీ

- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి









**నాగర్ కర్నూల్ (ప్రజా జ్యోతి) 27 జూన్:** లి వచ్చే డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి అన్నారు.గురువారం నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండల పరిధిలోని కుమ్మెర,సీరసవాడ గ్రామాలలో నూతనంగా నిర్మించిన పాఠశాలలను ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తుందని,విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం పాఠశాలల్లో నూతన సంస్కరణలను తీసుకొస్తుందని,ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు విద్యాశాఖను కూడా ముఖ్యమంత్రి తానే స్వయంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు.మాజీ ఎమ్మెల్యే పాఠశాల కాంపౌండ్ నిర్మాణానికి 60 లక్షల బిల్లు చేయించుకుని తానే సొంతంగా ట్రస్టు ద్వారా పాఠశాల భవనాన్ని నిర్మించానని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రోహిణి గోవర్ధన్ రెడ్డి,ఎంపీటీసీ మల్లయ్య,ఉపాధ్యాయులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధితులకు నష్టపరిహారం చెక్‌లను అందించిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్ జూన్ 27 ( ప్రజా జ్యోతీ బ్యూరో )** విద్యుత్ షాక్ ద్వారా మృతి చెందిన గొర్రెలకు మరియు బర్రెలకు సంబంధించి వాటి యజమానులకు విద్యుత్ శాఖ నుంచి వచ్చిన నష్టపరిహారాన్ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గురు వారం తన క్యాంపు కార్యాలయంలో చెక్కు లను అందజేశారు. విద్యుత్ శాఖ నుంచి వచ్చిన నష్టపరిహారాన్ని అందుకున్నవారు జమిస్తాపూర్ సత్తయ్య కు 7000, ఒబులాయపల్లి నర్సింహులు కు 40,000 క్రిష్ణయ్య కు 14,000 ల చెక్కు లను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎడిఇ మద్దిలేటి, ఇంచార్జ్ ఎఇ (రూరల్) వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి నియోజక వర్గంలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

- జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి





**మల్కాజిగిరి, జూన్ 27, (ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి నియోజక వర్గంలోని పలు డివిజన్ లలో ఉన్న స్థానిక సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం ఆయన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివిధ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. నియోజకవర్గంలో ప్రధాన సమస్యలైన అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లు, నూతన లైబ్రరీ కొరకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని,అల్వాల్ లోని పాత లైబ్రరీ భవనాన్ని పునర్నిర్మాణం చేయాలని, అల్వాల్ ముదిరాజ్ సంఘం కొరకు కేటాయించిన స్థలం వారికి అందజేయాలని కోరారు. మల్కాజిగిరి డివిజన్ లోని ఎంఎంటీఎస్ రెండో ఫేస్ లో ఇళ్ళు కోల్పోయిన బాధితులకు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలన్నారు. నియోజకవర్గంలో ఫైర్ స్టేషన్ లేదని, అల్వాల్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ బేగంపేట్ నుండి అల్వాల్ లో ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. వాజ్ పేయ్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ, ఇంటర్ కాలేజీలలో సమస్యలను పరిష్కరించాలని, శ్మశాన వాటికల సమస్యలు పరిష్కరించాలని, నూతనంగా నిర్మించ బోయే తుర్కపల్లి రైల్వే అండర్ బ్రిడ్జికి సంబంధించిన భూ సేకరణ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. చెరువులు కబ్జాలు కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ,ఎమ్మెల్యే కోరారు. దీనికి, కలెక్టర్ గౌతమ్ సానుకూలంగా స్పందించి వీలైన తొందర్లోనే ఆయా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ కిషోర్, మేకల మరాము యాదవ్, ఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బద్దం పరుశురాం రెడ్డి, జీ కే హన్మంతరావు, జేఏసీ వెంకన్న, అరుణ్ రావు, కరమ్ చంద్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, మధుసూధన్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, తులసి సురేష్, బాలకృష్ణ, సతీష్, తుపాకుల జనార్ధన్, బైరి అనిల్, మోసిన్, ప్రభాకర్, మల్లేష్ గౌడ, దినకరన్ తదితరులు పాల్గొన్నారు.

# ‘హెలెన్ కెల్లర్’ సేవలు అభినందనీయం

## ఎన్‌వినయ్, వీహెచ్ పీఎస్ అధ్యక్షుడు



**మల్కాజిగిరి, జూన్ 27, (ప్రజాజ్యోతి):** వికలాంగుల అభ్యున్నతికి ‘హెలెన్ కెల్లర్’ చేసిన సేవలు అభినందనీయ మని,ఆమె జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయక మని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్ పీఎస్) అధ్యక్షుడు ఎన్.వినయ్ అన్నారు. గురువారం ఆయన ,మల్కాజిగిరి గాంధీ పార్క్ లో హెలెన్ కెల్లర్’ 144 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి తోటి వికలాంగులకు పంచి పెట్టారు. అనంతరం వినయ్ మాట్లాడుతూ.. హెలెన్ కెల్లర్ కి 19 నెలల వయసులో చూపు, వినికిడి శక్తి కోల్పోయిందన్నారు. అంధుల స్కూల్లో చేరిన అమె,తనలా ఎవరూ ఇలాంటి బాధలు పడకూడదని భావించి, ‘లిపి’ ద్వారా ఎంతో మంది అంధ, మూగ వికలాంగులకు ఆమెకు ఆదర్శప్రాయంగా మారిందని తెలిపారు. అంతటి గొప్ప మహనీయురాలు జయంతిని జరుపుకోవడం తమందరికి చాలా సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎరుపాలి. మంగమ్మ, గుడ్ వే ఫౌండేషన్ ఛైర్మన్ షణ్ముఖ రావు, ఎన్.శాంతాబాయి, బి.లక్ష్మి, అర్.కృష్ణ నాయక్, ఆర్.మల్లేష్, రజిత, శోభ, జ్యోతి, విజయలక్ష్మి, రాము తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్‌ను కలిసిన మేకల రాముయాదవ్



మల్కాజిగిరి,జూన్ 27, (ప్రజాజ్యోతి): బీఆర్ ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను బీఆర్ ఎస్ సీనియర్ నేత మేకల రాముయాదవ్ ఎర్రవల్లి ఫాంహౌస్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో కేసీఆర్ ను కలుసుకున్నట్టు రాముయాదవ్ తెలిపారు. డివిజన్ లో ప్రజలకు నిరంతరం అందు బాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారం చేయాలని, అదే విధంగా క్యాడర్ ను కాపాడు కుంటూ బీఆర్ ఎస్ మరింత పటిష్టత కోసం తీసుకోవాలని ఈ సందర్భంగా కేసీఆర్ తమకు దిశానిర్దేశం చేశారని మేకల రాము యాదవ్ తెలిపారు.

# సఫిల్ గూడలో సమస్య తీర్చాలని కార్పొరేటర్ వినతి



మల్కాజిగిరి, జూన్ 27, (ప్రజాజ్యోతి): మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ గురువారం జీహెచ్ ఎంసీ చీఫ్ ఇంజినీర్ దేవానందను కలిశారు. సఫిల్ గూడ రైల్వే గేట్ వద్ద కార్లు, ఆటోలు, అంబులెన్సులు పోవడానికి దారి లేకపోవడంతో టన్నెల్ కు సంబంధించిన ఫైల్ తీయించి చర్చించారు. పెండింగ్ లో ఉందని తెలుసుకుని, సచివాలయంలో ఎంఏయుడీ ప్రిన్సిపాల్ సెక్రటరీ దానకిషోర్ ను కలిసి త్వరగా ఫైల్ క్లియర్ చేయాలని కార్పొరేటర్ కోరారు.

# మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల వేతనాలు

## – ఏపిలో ఇస్తున్నట్లు 21 వేల రూపాయలు ఇవ్వాలి, పర్మనెంట్ చేయాలి




జహీరాబాద్, జూన్ 27( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ కేంద్ర పట్టణ పరిధిలోని మున్సిపల్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులుకు కనీస వేతనాలు 26 వెలకు పెంచాలని, ఆలోపు ఏపీ లో ఇస్తున్నట్లుగా 21 వేలు అయినా వెంటనే ఇవ్వాలని, పర్మనెంట్ చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహీపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల చిన్న చూపు చూడటం సరైంది కాదని, తక్షణ మే జీతాలు పెంచాలని, పర్మనెంట్ చేయాలని లేనట్లయితే ఆందోళన ను ఉధృతం చేస్తామని అన్నారు. అనంతరం కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కామయ్య, యశోదమ్మ, మోహన్, సంజీవ్, తదితరులు ఉన్నారు.

# కక్ష గట్టి నష్ట పరిచారు

## – కోతి మీరా పంటపై గడ్డి మందు పిచికారీ
## – రైతు ఎల్లిగడ ఏగొండ స్వామి ఆవేదన





మెదక్ ప్రజాజ్యోతి :ఆరుగాలం కష్టపడి పదిమందికి అన్నం పెట్టే రైతు ఫై కక్ష గట్టి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు పంటకు విషప్రయోగం చేయడంతో లక్షల్లో నష్టపోయిన సంఘటన మెదక్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే జిల్లాలోని మెదక్ మండల పరిధిలోని గుట్టకింది పల్లి గ్రామానికి చెందిన ఎల్లిగడి ఏగొండ స్వామి గత నెల రోజుల క్రితం సుమారు 40 వేల పెట్టుబడితో తన వ్యవసాయ పొలంలోని 20 గుంటల విస్తీర్ణం లో ప్రత్యామ్నాయ పంట కొత్తి మీరా పంటను ఎంచుకొని ఎండ ,వర్షాన్ని లెక్క చేయకుండా సాగుచేశారు. తీరా పంట చెత్తుకొచ్చే సమయానికి గుర్తు తెలియని వ్యక్తులు తనపై కక్ష గట్టి పంట నష్టం జరిగి నష్ట పోవాలనే కోత్తి మీరా పంటకు గడ్డి మందు పిచికారి చేశారు. దింతో పంట మొత్తం రసాయన మందుకు పూర్తిగా ఎండిపోయిందని రైతు ఏగొండ ఆవేదన వ్యక్తంచేశారు. దీనివల్ల రావాల్సిన ఆదాయం సుమారు 3 లక్షల వరకు నష్టం వాటిల్లిందని వాపోయారు.తనకు నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వం కూడా నష్టపోయిన పంటకు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## – జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రజాజ్యోతి : జూన్ 27 జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం చిలప్ చేడు మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసీల్దారుతో ధరణి దరఖాస్తుల పరిష్కరణ పురోగతిని కలెక్టర్ పరిశీలించారు.పరిష్కరించేందుకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వారం రోజుల్లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. ఆ మేరకు మండల తహసిల్దార్లు రోజువారీగా విభజించుకొని పరిష్కారం చేయాలని ఆదేశించారు. అదనపు సమయం కేటాయించి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముసాదిక్, డిప్యూటీ తహసిల్దార్ సింధుజ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసామర్థ్యాలు మెరుగు పడాలి

## – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ ప్రజాజ్యోతి : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాసామర్థ్యాలు మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.గురువారం చిల్పిచేడు జిల్లా పరిషత్ పాఠశాల అంగన్వాడి కేంద్రం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పిల్లలు చదువులో వెనుకబడినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తించారు. వెంటనే ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ సబ్జెక్టుల వారీగా బోధన నైపుణ్యాలు మెరుగుపడాలని తద్వారా పిల్లలకు ఉత్తమ ఫలితాలు ఉంటాయని చెప్పారు. ఒక నెల గడువులోపు బోధనా విధానాల్లో మార్పు రావాలని మళ్లీ క్షేత్రస్థాయి పర్యటనలు విద్యార్థుల సామర్థ్యాల్లో వ్యత్యాసం కనపడకూడదని ఆదేశించారు. అనంతరం చిల్పిచెడు గ్రామంలో పర్యటించి బడి బయట పిల్లలు ఎవరైనా ఉన్నారా స్వయంగా విద్యార్థుల తల్లిదండ్రులను అడిగితెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి చిన్నపిల్లలకు అందుతున్న పౌష్టికాహారం వివరాలను సంబంధిత అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు గ్రామంలో మూడు సంవత్సరాలు నిండిన చిన్నపిల్లలను అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో చెలరేగిపోతున్న మట్టి మాఫియా అడ్డు అదుపు లేకుండా అక్రమంగా మట్టి రవాణా

## – రాత్రి వేళల్లో అధికారుల కళ్ళు కప్పుతున్న మట్టి మాఫియా దారులు

మనోహరాబాద్, జూన్ 27 ( ప్రజా జ్యోతి ) మనోహరబాద్ మండలం పర్కిబండ గ్రామ శివారు. లో గల సర్వే నెం:209 లో అక్రమంగా రాత్రి వేళల్లో అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్నారని. నమ్మ దగ సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు సిబ్బంది సుమారు రాత్రి 10-00 గంటల ప్రాంతంలో అక్రమ మట్టి తరలింపును అడ్డుకునే ప్రయత్నంలో హిటాచి నీ పట్టుకొని తమ అధీనంలోకి తీసుకొని. అనంతరం అక్కడి నుండి పారిపోతున్న ట్రాక్టర్లను రెవెన్యూ సిబ్బంది పట్టుకునే ప్రయత్నం చేయగా పర్కిబండ గ్రామానికి చెందిన అనంతరం అక్కడి నుండి పారిపోతున్న ట్రాక్టర్లను రెవెన్యూ సిబ్బంది పట్టుకునే ప్రయత్నం చేయగా పర్కిబండ గ్రామానికి చెందిన పిట్ల కృష్ణ, కుమ్మరి నాగేష్, వారు రెవెన్యూ సిబ్బంది పైకి వెళ్లి దుర్భాషలాడుతూ, దాడి చేయుటకు ప్రయత్నించిన ఇరువురిపై స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయుటకు సిఫారసు చేయడం జరిగినది. మనోహరాబాద్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తెలిపారు.



# నేడే సర్వసభ్య సమావేశం



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 27 :** మండల చివరి సర్వసభ్య సమావేశం ఈరోజు 11 గంటలకు 30 నిమిషాలకు (28)న నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా తెలిపారు,జులై 4తో ఎంపీటీసీల పదవి కాలం ము-గిస్తుండడంతో ప్రజా ప్రతినిధులకు సన్మానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు,ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు సకాలంలో విధిగా హాజరు కావాలి అన్నారు,ఈ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,ఎంపీడీవో నాగేశ్వర గుప్త తెలిపారు

## చెంచు మహిళపై మానవ మృగాలు చేసిన హింసకు ఖండిద్దాం

– డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

**గజ్వేల్ రాయపోల్ జూన్ 27 ప్రజా జ్యోతి** చెంచు మహిళ ఈశ్వరమ్మపై అత్యంత అమానవీయంగా హింసించి,అత్యాచారం చేసి హత్యచేయడానికి కృరమృగాల మాదిరిగ సభ్యసమాజం తలదించుకునే విధంగా నాగర్ కర్నూల్ జిల్లా మూల చింతలపల్లి గ్రామానికి చెందిన దుర్మార్గులు తన ఉన్న భూమిని కాజేయడానికి ఆమె ను అత్యంత కృరంగా ప్రవర్తించిన నీచులపై చట్టపరమైన చర్యలు తిసుకొని కఠినాతి కఠినంగా శిక్షించాలని గురువారం నాడు ఒక ప్రకటనందు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన చెంచు మహిళకు ఉన్న భూమిని గుంజుకొవడానికి దుర్మార్గంగా ఆమెను వివస్త్రను చేసి వారికి ఇష్టమున్నపద్ధతిలో వాడుకొని ,పెట్రోల్ పోసి నిప్పంటించి అధారాలు లేకుండా ప్రాణం తీయడానికి ఒడిగట్టిన ఉన్మాదులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో చంద్రం,సత్తయ్య పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వినియోగంపై తనిఖీలు

– హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్



**హుస్నాబాద్, జూన్ 27 (ప్రజా జ్యోతి):** నార్కోటిక్ డాగ్స్ (పోలీస్ జాగిలం) ద్వారా గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై హుస్నాబాద్ పట్టణం తదితర ప్రాంతాలలో గురువారం తనిఖీలు నిర్వహించడం జరిగిందని హుస్నాబాద్ ఎస్సై మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం హుస్నాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాలలో గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగిందని, నార్కోటిక్ డాగ్స్ ద్వారా గ్రామాలలో, పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో మరికొన్ని బ్లాక్ స్పాట్స్ లలో త్వరలో తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు సమూలంగా నిర్మూలించే విధంగా ప్రణాళికలు తయారు చేయడం జరిగిందన్నారు. అమ్మే వారిపై, కొనే వారిపై ప్రత్యేకంగా నిఘా పెట్టడం జరిగింది అన్నారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠినంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు కలిగివున్న, రవాణా చేసిన, ఇతరులకు అమ్మిన ఎలాంటి సమాచారం ఉన్న డయల్ 100 లేదా హుస్నాబాద్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.-

## పాల ధరలు తగ్గించడంతో.. పాడి రైతులు ఆగ్రహం

– అధికారులను బంధించిన పాడి రైతులు



**కోహెడ జూన్ 27 (ప్రజా జ్యోతి)** కరీంనగర్ పాల ఉత్పత్తి సంస్థ వారు భారీగా పాల ధరలు తగ్గించడంతో.. పాడి రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరు నెలల్లో 7 రూ. వరకు తగ్గడంతో.. కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలోని పాల కేంద్రంలో.. సూపర్ వైజర్ కర్ణాకర్ రెడ్డి, డాక్టర్ ప్రసన్న కుమార్ లను బంధించి, గురువారం నిరసన తెలిపారు. పశువుల దానా ధరలు, అలాగే పాల పాకెట్ లు, పెరుగు వివిధ పాల వస్తువుల ధరలు భారీగా పెరుగుతున్న... పాల ధరలు తగ్గించి పాడి రైతులకు నష్టం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విజయ, ముల్కనూర్ పాల ఉత్పత్తి సంస్థ వారు పాడి రైతులకు మేలు చేస్తుంటే, ఎండనక, వాననక కష్ట నష్టాలను ఓర్చుకొని పశువులకు సేవ చేసి పాలను ఉత్పత్తి చేస్తున్న రైతులను.. కరీంనగర్ డైరీ వారు నిలువు దోపిడీ చేస్తున్నట్లు తెలిపారు.

# బీసీలకు మంత్రి పదవులు కేటాయించాలి



**నాగర్ కర్నూల్ (ప్రజా జ్యోతి) 27 జూన్:** రాబోయే మంత్రివర్గ విస్తీర్ణలో బీసీలకు మంత్రి పదవులు కేటాయించాలని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్,ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాళ్ల నిరంజన్ లు డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే మంత్రివర్గ విస్తీర్ణలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తో పాటు ముగ్గురు బిసి ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు,పీసీసీ అధ్యక్ష పదవి బీసీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వార్షిక బడ్జెట్లో బీసీలకు అదనంగా 20,000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత 20 వేల కోట్ల రూపాయలు బడ్జెట్లో ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు.డిమాండ్లు నెరవేరని ఎడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కుంభ మల్లేష్ ,సుధాకర్ గౌడ్ నిరంజన్ యాదవ్, యాదగిరి,లక్ష్మణాచారి కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ కళాశాలకు బస్సు అందజేత






**నాగర్ కర్నూల్ జిల్లా( ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 27** గురువారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రాంగణంలో శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి సతీమణి కూచుకుళ్ళ సౌభాగ్యమ్మ పేరుపై మెడికల్ కళాశాలకు బస్సును అందజేశారు. మెడికల్ కళాశాలకు అందజేసిన బస్సును మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. కూచుకుళ్ల ఫౌండేషన్ ( ఇన్ ది మెమొరీ ఆఫ్ కీ .శే . కూచుకుళ్ల సౌభాగ్య ) మెడికల్ కాలేజ్ విద్యార్థుల సౌకర్యార్థం కోసం బస్ ని డొనేట్ చేయడం జరిగింది అని కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి డాక్టర్ రాజేష్ రెడ్డి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ , విద్యార్థులు %%. తదితరులు పాల్గొన్నారు

## జిల్లా మత్స్య సహకార సంఘం మొదటి కార్యవర్గ సమావేశం

– జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎ.కాంత్ కుమార్ ముదిరాజ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్27:**నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఫిషరీస్ ఆఫీస్ లో జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు ఎ.కాంత్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ చేప పిల్లల టెండర్స్ నోటిఫికేషన్ ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి అన్నారు,మరియు జిల్లాలోని పలు గ్రామ సొసైటీలలో ముదిరాజులకు మత్స్య సహకార సభ్యత్వం చేయడం గురించి, సభ్యత్వం ఉన్న సభ్యులకు గల ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద ఇన్సూరెన్స్ వివరాలు గురించి డిస్ట్రిక్ ఫిషరీస్ ఆఫీసర్ రాణా ప్రతాప్ గారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు నీరటి నరసింహ నాయుడు మరియు డైరెక్టర్స్, హనుమంతు, రామకృష్ణ, ఆనంద్,పెద్ద విజయ్, అంజనేయులు, సరిత, వెంకటేష్, ఎదురింటి శ్రీనివాసులు, ఉషనప్ప పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పశువు మృతి
## చెందిన రైతుకు చెక్కును అందించిన డిఈ సంజీవ్



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 27(ప్రజా జ్యోతి):** విద్యుత్ షాక్‌తో పశువు మృతి చెందిన రైతు కిష్టం లక్ష్మయ్య కు గురువారం 40 వేల రూపాయల చెక్కును వికారాబాద్ డీఈ సంజీవ్ చేతుల మీదుగా అందజేశారు. గత ఏడాది ఆగస్టు నెలలో పూడూర్ మండల పరిధిలోని ఎన్నేపల్లి గ్రామానికి చెందిన కిష్టం లక్ష్మయ్య అనే రైతు పశువు విద్యుత్ తీగ తెగిపడి విద్యుత్ షాక్ తో మృతి చెందింది. దీంతో రైతు కిష్టయ్య పరిస్థితి తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు రైతు కిష్టయ్యకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. గురువారం రూ.40వేల చెక్కు ను వికారాబాద్ లోని విద్యుత్ డిఇ కార్యాలయంలో రైతు కిష్టయ్య కు అందజేశారు.

## ఎస్ఎఫ్ఐ తాండూర్ డివిజన్ అధ్యక్షునిగా దీపక్ రెడ్డి ఎంపిక

### – విద్యార్థుల పక్షాన నిరంతర పోరాటం – ఎస్ఎఫ్ఐ ప్రకటన



**తాండూర్ జూన్ 27 (ప్రజా జ్యోతి :-** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) వికారాబాద్ జిల్లా సూచనల మేరకు తాండూర్ డివిజన్ నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తాండూర్ డివిజన్ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు దీపక్ రెడ్డి గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాటం చేసేందుకు నూతన కమిటీ పని చేస్తుంది అన్నారు. తాండూర్ డివిజన్ పరిధిలో కొనసాగుతున్న ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఇష్టానుసారంగా ఫీజులు వసులు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు, తదితర సామాగ్రిని పాఠశాలలోనే ఒక వ్యాపార సంస్థగా మార్చుకొని డబ్బులు సంపాదించే దిశగా నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. పరిస్థితి ఉంది, ఇలాంటి పరిస్థితిలో కూడా విద్య శాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని చెప్పారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ డివిజన్ కార్యదర్శి సీరియల్, విద్యార్థి సంఘం నాయకులు మహమూద్, అనిల్, శ్రీధర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరుణ దేవుడా కరుణించవయ్యా! వర్షాలు కురిపించవయ్యా..





**పరిగి, జూన్ 27 : (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా పరిగి మండలం రాపోలు గ్రామంలో గత మూడు రోజుల నుండి మహిళలు కప్పను కట్టి వరుణ దేవుడు కరుణించి బాగా వర్షాలు పడాలని వేడుకున్నారు. గురువారం మూడవ రోజు ముసిలమ్మ గుట్టకు వెళ్లి అమ్మవారికి వరద పాశం చేసి గ్రామంలో గుళ్ళకు పూజలు నిర్వహించి భోనం చేసి కప్పను గంగా మాతలో వదిలేసి అందర గంగమ్మ కు వేడుకొని పూజలు నిర్వహించారు. తొలకరి జల్లులతో ఆశీర్వదించిన గంగమ్మ తల్లి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి రైతన్నలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని చెరువులు కుంటలు బాగా నిండాలని ముక్కోటి దేవులను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెంకటేష్ , యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్, గ్రామ ఉపాధ్యక్షులు రాకేష్ , అంజయ్య , రామయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ఫ్లూ వ్యాక్సినేషన్ అత్యవసర రక్షణ కవచం

### – అంకుర ఆస్పత్రి డాక్టర్ కెకె దుర్గా ప్రసాద్



**బంజారాహిల్స్, జూన్24(ప్రజాజ్యోతి) :** వర్షాకాలంలో ఫ్లూ వ్యాక్సినేషన్ అత్యవసరమైన రక్షణ కవచం అని అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ కెకె దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. పెరిగిన జనాభా సాంద్రత, ఫ్లూ వ్యాప్తికి హైదరాబాద్ వంటి పట్టణ కేంద్రాలు అధిక ప్రమాదాలను ఎదుర్కుంటున్నాయని, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) నుండి ఇటీవలి డేటా వర్షాకాలంలో ఫ్లూ కేసుల పెరుగుదలను సూచిస్తుందని, ఇది ఆసుపత్రిలో చేరడం, సమస్యల పెరుగుదలకు దారితీస్తుందని పేర్కొన్నారు. మహిళలు,పిల్లల కోసం అంకురా హాస్పిటల్లో ఫ్లూ వ్యాక్సినేషన్ ప్రాముఖ్యతను తెలియజేస్తున్నామని తెలిపారు. ఫ్లూ రోగనిరోధక శక్తిని నిర్ధారించడం, వర్షాకాలంలో ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్ లో వర్షాకాలం సందర్భంగా ఫ్లూ వ్యాక్సినేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వడం అనేది కీలకమైన ప్రజారోగ్య కార్యక్రమమని తెలిపారు. విస్తృతంగా వ్యాక్సినేషన్‌ను ప్రోత్సహించడం, దాని ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం ద్వారా, హైదరాబాద్ లో ఫ్లూని సమర్థవంతంగా ఎదుర్కోగలమని, ఈ వర్షాకాలంలో ఆరోగ్యవంతమైన హైదరాబాద్‌ను తీర్చిదిద్దే ప్రయత్నాల్లో ఐక్యంగా కలిసి నడుద్దామని పిలుపునిచ్చారు.

## ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతగా మెలగాలి

### – బేగంపేట్ టిటిఐ ఎసిపి జి శంకర్ రాజు



**హైదరాబాద్,జూన్27(ప్రజాజ్యోతి)::** ట్రాఫిక్ నిబంధనల పాటించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు బాధ్యతగా మెలగాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రేనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఎసిపి జి శంకర్ రాజు సూచించారు. గురువారం హైదరాబాద్ అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్ నందు టిటిఐ బేగంపేట్ సిబ్బంది ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిపి జి శంకర్ రాజు మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలపై పిల్లల పట్ల తల్లిదండ్రుల బాధ్యత వహించాలన్నారు. రోడ్డు దాటుతున్నప్పుడు తమ చేతిని పట్టుకోవడం ప్రాముఖ్యతను చిన్నపిల్లలకు నేర్పాలని, పిల్లలను ఎల్లప్పుడూ పర్యవేక్షించాలని సూచించారు. పిల్లలను కారు లేదా బైక్ పైన కూర్చోబెట్టిన తరువాతనే ముందుకు కదలేలా జాగ్రత్తలు వహించాలని సూచించారు. పాఠశాల బస్సు వచ్చినప్పుడు, నిర్ణీత స్టాప్ వద్ద చిన్న పిల్లల కోసం వేచి ఉండాలన్నారు. పిల్లలను ఎప్పుడూ కూడా రోడ్డు దాటమని చెప్పకుండా వారి దగ్గరకు వెళ్లి వారితో కలిసి రోడ్డు దాటాలని తెలిపారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఎల్లప్పుడూ సీట్‌బెల్ట్ ధరించాలని, పిల్లల సీట్‌బెల్ట్ కూడా సరిగ్గా పట్టీ ఉండేలా చూసుకోవాలని, పాఠశాలల దగ్గర డ్రైవింగ్ వేగం తగ్గించాలని సూచనలు చేశారు.డ్రంకెన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా, సరైన నంబర్ ప్లేట్, సెల్ ఫోన్ డ్రైవింగ్, రోడ్డుపై ఇతర ఉల్లంఘనల పర్యవసానాల గురించి వివరించారు. స్కూల్ సిబ్బందికి రోడ్డు భద్రత జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పివిల్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ ప్రిన్సిపాల్ మిస్ జి వనజ, వైస్ ప్రిన్సిపాల్ మిస్ రచనా సింగ్, 100 మంది విద్యార్థులు,పాఠశాల తదితర సిబ్బంది హాజరయ్యారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రింటర్ వితరణ

### – పాఠశాల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

### – సీనియర్ న్యాయవాది బిజెపి మండల ఉపాధ్యక్షుడు గౌండ్ల కృష్ణ గౌడ్



**చేవెళ్ల జూన్ 27(ప్రజా జ్యోతి):** కందవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సీనియర్ న్యాయవాది బిజెపి మండల ఉపాధ్యక్షుడు గౌండ్ల కృష్ణగౌడ్ అన్నారు. గురువారం చేవెళ్ల మండలం కందవాడ గ్రామంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు ప్రింటర్ వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళల అందిస్తానని విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ మాట్లాడుతూ... స్కూల్ అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించి ప్రోత్సహిస్తున్న కృష్ణ గౌడ్ కు పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు భోగం నరేందర్, దర్శన్ గౌడ్, కుమార్, రమణారెడ్డి ఉపాధ్యాయుల బృందం, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనం చేసుకోబోతున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

### – ఘనంగా స్వాగతం పలికేందుకు నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం



**కూకట్ పల్లి, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని 5 ఫేస్ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం పలికేందుకు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి సారిగా ఈ 29న తెలంగాణ రాష్ట్రంలోని కొండగట్టు అంజన్న సన్నిధిలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు విచ్చేస్తున్నారు. జనసేన నాయకులు మరియు వీర మహిళలు నియోజకవర్గం నుంచి తరలి వెళ్లి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కాకుమాను లక్ష్మణరావు, వేముల మహేష్, కలిగినిడి ప్రసాద్, అడబాల షణ్ముఖ, పులగం సుబ్బు , పసుపులేటి ప్రసాద్, ఆకాష్ రెడ్డి, మణికంఠ, వీర మహిళలు అడబాల లక్ష్మీ , శిరీష తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు

### – నివాళులు అర్పించిన తెదేపా అధ్యక్షుడు కూతాడి నర్సింహ





**మేడిపల్లి, జూన్ 27 ప్రజాజ్యోతి :–** నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు గత నెలలో ఎలక్షన్ కోడ్ సందర్భంగా జయంతి సంబరాలు నిర్వహించనందున గురువారం రోజున ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పీర్జాధిగూడ కార్పొరేషన్ లో ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కుతాడి నర్సింహ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల కాలంలో అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌దేనని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని, తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఉండిపోతుందని అన్నారు. ఇ కార్యక్రమాన్ని అధిష్టానం ఆదేశానుసారం ప్రతి నెల 28వ తేదీన జరపబడుతుందని అన్నారు. ఇ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్, గడ్డం లక్ష్మణ్, డా.చాంద్ పాషా, డా. శ్రీనివాస్, ఖాదర్, శ్రీనివాస్, సువర్ణ, ఆమని, విరమణి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయడం జరిగింది.

## ఎల్లమ్మ బండలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరిస్తాం

### – కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లో ఉన్న విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలో ఉన్న విద్యుత్ కు సంబంధించిన సమస్యలపై మేడ్చల్ జోన్ సీజీ ఎం కె.సాయిబాబా తో కలిసి ఎల్లమ్మబండ స్లమ్ ప్రాంతాలలో పాదయాత్ర చేస్తూ విద్యుత్ సమస్యలను ఇన్స్పెక్షన్ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కొన్ని చోట్ల విద్యుత్ వైర్లు, స్తంభాలు మార్చాలని, కొత్త ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేయడం, పాత ట్రాన్స్ఫార్మర్స్ కు చుట్టూ ఫీనిషింగ్ లేక చాలా ప్రమాదకరంగా ఉన్నాయని కార్పొరేటర్ విద్యుత్ శాఖ అధికారులకు వివరించారు. అదేవిధంగా కొన్నిచోట్ల రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంబాలను ప్రక్కకు జరపవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు కూకట్ పల్లి డిఈ చక్రవర్తి, ఏ డి ఈ ప్రసాద్, భాగ్యనగర్ ఏ ఈ షాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, వెంకట్ నాయక్, షౌకత్ అలీ, మున్నా, సయ్యద్, అశోక్, శంకర్ గౌడ్, ఫారూఖ్, ఖలీమ్, బషీర్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో అందుబాటులోకి 4కె లేజర్ సినిమా



**హైదరాబాద్, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** దేశంలో అతిపెద్ద, అత్యంత ప్రీమియం సినిమా ఎగ్జిబిటర్ అయిన పీవీఆర్ ఐనాక్స్ లిమిటెడ్ అన్ని ఆడిటోరియంలలో ఆల్ 4 కె లేజర్ ప్రొజెక్షన్ తో హైదరాబాద్ లో తన కొత్త 4–స్క్రీన్ సినిమాను పీవీఆర్ ఐనాక్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ బిజిలి గురువారం ప్రారంభించారు. ప్రిజమ్ మాల్ లో ఉన్న ఈ అత్యాధునిక థియేటర్ గచ్చిబౌలి ప్రాంత సినీప్రియులకు విస్తృతమైన సౌకర్యాలతో అసమానమైన సినిమా అనుభూతిని అందిస్తుందన్నారు. హైదరాబాద్ నగరంలో పీవీఆర్ ఐనాక్స్ లిమిటెడ్ వారికి 17 ప్రాపర్టీస్లో 97 స్క్రీన్లు ఉన్నాయన్నారు. అదే తెలంగాణలో అయితే 20 ప్రాపర్టీస్లో 110 స్క్రీన్లు ఉన్నాయన్నారు. దక్షిణ భారత దేశంలో మొత్తం 102 ప్రాపర్టీస్లో 579 స్క్రీన్లతో తన పట్టును నిరూపిస్తోంది. దీన్ని ఈ కొత్త థియేటర్ మరింత బలోపేతం చేయనుందన్నారు.

## ఎస్‌పిఎన్ఐ ఎండీ, సీఈఓగా గౌరవ్ బెనర్జీ



**హైదరాబాద్, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** ఎంటర్టైన్మెంట్ పరిశ్రమలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న సోనీ పిక్చర్స్ నెట్వర్క్స్ ఇండియా(ఎస్.పి.ఎన్.ఐ) నూతన ఎండీ, సిఇఒగా గౌరవ్ బెనర్జీని నియమిస్తున్నట్లు ఎస్పీఎన్ఐ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఎన్.పి.సింగ్ స్థానంలో గౌరవ్ బెనర్జీ 25 ఏళ్ల పాలనలో ఎస్పీఎన్ఐని అపూర్వ శిఖరాలకు తీసుకెళ్లారని తెలిపారు. ఎన్.పి.సింగ్ యొక్క అసాధారణ నాయకత్వంలో, ఎస్.పి.ఎన్.ఐ వినోద పరిశ్రమలో అద్భుతమైన విజయాన్ని, సృజనాత్మకతను సాధించిందన్నారు. గౌరవ్ బెనర్జీ మాట్లాడుతూ ఎస్పీఎన్ఐలో ఎండి, సిఇఒ పాత్రను స్వీకరించడం గౌరవంగా ఉందన్నారు.

## జలమండలి నూతన జీఎం అశోక్ ను కలిసిన కార్పొరేటర్ రాజ్యలక్ష్మి



**మౌలాలి, జూన్ 27, (ప్రజాజ్యోతి):** జలమండలి నూతన జనరల్ మేనేజర్ అశోక్ ని గురువారం వినాయక్ నగర్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను పూలబొకే తో స్వాగతించి, శాలువాతో సన్మానించారు. వినాయక్ నగర్ డివిజన్ లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్, జీఎం ఆశోక్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, నాయకులు గోపాల్, శ్రీకాంత్ యాదవ్, జగదీష్ చారీ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 29న ఆరోగ్య సదస్సుకు హాజరుకావాలి

### – గాంధీ సంస్థల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ ప్రకృతి వైద్యులు డాక్టర్ రామచంద్ర డాక్టర్ పద్మల ఆధ్వర్యంలో ఈనెల 29 రోజున స్థానిక రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాల్ నల్లగొండ రోడ్డులోనీ హాలులో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉ. 9 నుండి 12 గంటల వరకు సదస్సు కొనసాగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధుల బారిన పది పలు నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ వైద్యం పేరుతో నానాయాతన పడుతున్నారు. కావున అలాంటి వారు తప్పకుండా ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలనేది ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అన్నారు. ఈ సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ మె–రుగు మధులు మాట్లాడుతూ ప్రజారోగ్యం లక్ష్యంగా గాంధీ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ప్రకృతి వైద్య ఆరోగ్య సదస్సుకు హాజరు కావాలని, ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకునే మార్గాలను తెలుసుకొండని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆరోగ్య సదస్సు ప్రారంభ కార్యక్రమానికి గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి ప్రముఖులు హాజరుకానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి సలావుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు కొత్త బాల్రాజ్, కే.సుభాష్ డాక్టర్ టి.సురేందర్ పాల్గొన్నారు.

## సైనిక్ పురి జలమండలి నూతన జీఎంగా అశోక్ బాధ్యతలు స్వీకరణ

**మౌలాలి, జూన్ 27, (ప్రజాజ్యోతి):** జలమండలి సైనిక్ పురి నూతన జనరల్ మేనేజర్ గా అశోక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా న్యూ ఫోరం ఫర్ బెటర్ మల్కాజిగిరి కమిటి అధ్యక్షుడు, బీజేపీ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు నూతన జీఎం ఆశోక్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మౌలాలి డివిజన్ లో నెలకొన్న వాటర్, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మోహన్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో న్యూ ఫోరం ఫర్ బెటర్ మల్కాజిగిరి కమిటీ వైస్ ప్రెసిడెంట్ రాకేష్, కిరణ్, సెక్రటరీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలలో సమస్యలు సత్వరమే పరిష్కారించాలి

### – కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ యాదవ్





**మౌలాలి, జూన్ 27, (ప్రజాజ్యోతి):** కాలనీలలో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారానికి జలమండలి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ యాదవ్ అన్నారు. గురువారం తన కార్యాలయంలో జలమండలి ఏఈ శ్రీనివాస్, సివరేజ్ సిబ్బంది, వివిధ కాలనీ సంఘాల అధ్యక్షులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్, డివిజన్ పరిధిలోని పలు బస్తీలు, కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. వాటిని వెంటనే పరిష్కరించాలని ఆమె కోరారు. పలు కాలనీలలో డ్రైనేజీ పనులకు సంబంధించి శాంక్షన్లు రావడం లేదని, జీఎం సునీల్ కి ఎన్నిసార్లు విన్నవించినా అవి పరిష్కారం కావడం లేదని వాటిపై వివరణ ఇవ్వాలని ఆమె కోరారు. మ్యాన్ హోల్ శుభ్రం చేసి వాటిని సిమెంట్ తో ప్లాస్టింగ్ చేసి, మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. డ్రైనేజీ లీకేజీలను అరికట్టి మురుగు నీరు సాఫీగా వెళ్ళ విధంగా చూడాలని ఆమె కోరారు. వర్షా కాలంలో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అధికారులు, సిబ్బంది పని చేయాలన్నారు. పీబీ కాలనీ, నెహ్రూనగర్ లలో నల్లాలో నీళ్లు సరిగా రావడం లేదని, అక్కడ వాల్వ్ లు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ సూచించారు. మౌలాలి డివిజన్ సమగ్రాభివృద్ధికి తాను రాజీ లేని పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. దీనికి అధికారులు, కాలనీవాసులు సంపూర్ణ సహకారం అందించాలని ఆమె కోరారు. ఇక నుంచి ప్రతి నెలా సమావేశాలు జరుగుతాయని, ఈ సమావేశంలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కార్పొరేటర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోయే రెండు రోజుల్లో నూతనంగా వచ్చిన వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ ని, అలాగే చీఫ్ జనరల్ మేజర్ ని కలిసి డివిజన్ లోని పెండింగ్ అభివృద్ధి పనులు, స్థానిక సమస్యలను వారి దృష్టికి తీసుకు వెళతానని కార్పొరేటర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్ లైన్ మెన్ లు సోమయ్య, ఐలయ్య అవినాష్, డ్రైనేజ్ ఇంచార్జ్ శివ, బిజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సింగం లింగారావు, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు, ముఖ్య కార్యదర్శి శివ గౌడ్, వెంకటేష్ నేత, గణేష్, వివిధ కాలనీల అధ్యక్షులు పోసెట్టి, గోపాల్ గౌడ్, వెంకటేష్ నేత,పర్వతాలుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పూల్ బాగ్ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

### – కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** పూల్ బాగ్ కాలనీలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని పూల్ బాగ్ కాలనీలో జరుగుతున్న వీడీసీసీ రోడ్డు పనులను స్టాండింగ్ కమిటీ సభ్యులు బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అధికారులకు సూచిస్తూ కాలనీ నీరు ఆగకుండా లెవెలింగ్ మెయింటైన్ చేస్తూ అలాగే నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్వాణ పనులను త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని ఆదేశించారు. అదేవిధంగా కాలనీలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తినా తక్షణమే తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం డీఈ బాలకిషన్, ఏఈ మహమ్మద్ రషీద్, వర్క్ ఇన్స్పెక్టర్ రాములుతో పాటు కాలనీ అధ్యక్షులు సభాపతి రెడ్డి, అనిల్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, బాల్ రెడ్డి, భగవాన్, మల్లారెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### – ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత

**చేవెళ్ల జూన్ 27(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచన లత పత్రిక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ కాలేజ్ విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, కామర్స్, కంప్యూటర్ సైన్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, జువాలజీ సబ్జెక్టుల్లో బోధించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఆయా సబ్జెక్టులలో పీజీలో 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీలు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని నెట్, ఎస్ఈటీ, సెట్, పీహెచ్డీ అదనపు అర్హతలు కలవారికి ప్రాధాన్యతనిస్తూ బోధన అనుభవం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థులు జూలై 1వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు.




## కుత్బుల్లాపూర్‌లో పేదల స్థలం కబ్జా

### – ఖాళీగా ఉందని కబలిస్తున్నారు




**కుత్బుల్లాపూర్ జూన్ 27(ప్రజా జ్యోతి )** నా స్థలాన్ని రక్షించాలని లబోదిబోమంటున్న భాదితుడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి కుత్బుల్లాపూర్ విలేజ్ లో పేదల స్థలాన్ని దోచుకునేందుకు ఓ ముఠా తిష్ట వేసింది. ఇంటి ఆవరణలో ఖాళీగా ఉన్న స్థలం కనపడటంతో సదరు భూ మాఫియా గ్యాంగ్ దానిపై కన్నేసి స్థలాన్ని ఆక్రమించుకునేందుకు శత విధాలా ప్రయత్నిస్తున్నారని భాదితుడు వాపోతున్నాడు. వివరాల్లోకెళ్తే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ విలేజ్.1973 నుండి.... గ్రామ కంఠం ద్వారా నలుగురు అన్నదమ్ములు గ్రామపంచాయతీ నుండి స్టలాన్ని పొందారు. అక్కడే పక్కన కొంత స్థలంలో గృహాన్ని ఏర్పాటు చేసుకొని అందులో బతుకు జీవనం కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా ఖాళీగా కనబడుతున్న అట్టి స్థలంపై కన్నేసిన బడా బాబులు స్థలాన్ని ఆక్రమించుకునేందుకు కొందరు రౌడీ మూకలను, కబ్జాదారులను అందులోకి ఉసిగొల్పి స్థలం మాదంటూ జులూం చూపిస్తూ రాత్రికి రాత్రే నిర్మాణాలు చేసేందుకు స్కెచ్ వేసి ఎకంగా ఒక రూమును నిర్మించారు. ఇదేంటని ప్రశ్నించిన స్థలం యజమానిని బెదిరిస్తూ భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు.

**రక్షక బటులే.... భక్షక బటులు.**

ఈకబ్జా వ్యవహారమై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా సదరు స్టేషన్ అధికారి కబ్జాదారులకు వంత పాడుతూ, భాదితుడు ఇచ్చిన పిర్యాదును తీసుకోకుండా తాత్సారం చేస్తున్నాడని స్థలం యజమాని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇటు పోలీసులు, అటు రెవెన్యూ అధికారులు గానీ తాతల కాలం నుండి గ్రామ కంఠం కిస్తులు కడుతూ వస్తున్న తర తరాల ఇళ్ల జాగను, అధికార పార్టీలో ఉన్న కొందరు నేతల పేర్లను వాడుతూ వారిని అడ్డం పెట్టుకొని కొందరు కబ్జాదారులకు, పోలీసులు రెవెన్యూ అధికారులు సలాం కొడుతూ మా అర్థనాదాల్ని పట్టించుకోవడం లేదని బాధితుడు కన్నీరు మున్నీరవుతున్నాడు. ఈవిషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ చూపాలని, ఎన్నో ఏళ్లుగా స్థలానికి సిస్తు కడుతూ వస్తున్న గ్రామ కంఠం స్థలాన్ని మాకు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని పాత్రికేయుల సమావేశంలో వేడుకుంటున్నాడు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### – రంగారెడ్డిగూడ వద్ద బైకును ఢీకొన్న ట్యాంకర్

### – బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్



**రాజాపూర్ జూన్ 27 (ప్రజాజ్యోతి):–** రంగారెడ్డి గూడ గ్రామ జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. రాజాపూర్ మండలం కుచ్చర్ కల్ గ్రామానికి చెందిన యాదయ్య అనే వ్యక్తి పలు పనుల నిమిత్తం షాద్ నగర్ పట్టణానికి వెళ్లి తిరిగి వస్తుండగా రంగారెడ్డి గూడా గ్రామనికి చేరుకోగానే వెనకనుంచి ఓ ట్యాంకర్ లారీ ఢీకొన్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో యాదయ్యకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుని భార్య మాలతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజాపూర్ ఎస్ఐ రవి నాయక్ తెలిపారు. రంగారెడ్డిగూడ వద్ద బ్రిడ్జి ఏర్పాటు చేయాలి రంగారెడ్డి గూడా గ్రామ జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం పాలవడం తమను కలిచి వేసిందని... తమ కళ్ళముందే లారీ ఢీకొని చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ రాజాపూర్ మండలం కుచర్కల్ గ్రామానికి చెందిన యాదయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని.. ఈ ప్రమాదం కేవలం బ్రిడ్జి లేనందుననే జరిగిందని... రంగారెడ్డి గూడా జాతీయ రహదారిపై వద్ద బ్రిడ్జి ఏర్పాటు చేసి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని సంఘటన స్థలంలో ఉన్న పలువురు గిరిజన నాయకులు, ప్రయాణికులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జాతీయ రహదారి ఉన్నతాధికారులు స్పందించి జాతీయ రహదారిపై గల ముఖ్య కూడళ్ళలో బ్రిడ్జిలను ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

## నేటి నుంచి జిల్లా స్థాయి క్రీడా పోటీల ఎంపికలు

**శామీర్ పేట్ , జూన్ 27 (ప్రజా జ్యోతి)** నేటి నుంచి జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల అధికారి జివి గోపాల్ రావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని వివిధ క్రీడా పాఠశాలలలో నాలుగవ తరగతి విద్యార్థుల ఎంపికలో భాగంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శామీర్ పేట మండలం పరిధిలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తెలంగాణ రాష్ట్రంలోని వివిధ క్రీడా పాఠశాలలలో నాలుగో తరగతిలో చేరనున్నట్లు చెప్పారు.



# మత్తు పదార్థాల నిర్మూలన యువత బాధ్యత

- సీపీ తరుణ్ జోషి ఐపీఎస్
- అందరి సమిష్టి కృషితోనే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యం
- జిల్లా కలెక్టర్ శశాంక ఐఏఎస్
- రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా వాకథాన్
- మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి






**మహేశ్వరం, జూన్ 27, (ప్రజా జ్యోతి )** అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినం సందర్భంగా ఈ గురువారం నాడు మహేశ్వరం జోన్ పరిధిలోని తుక్కుగూడలో రాచకొండ పోలీస్ కమిషనరేట్, మహేశ్వరం డీసీపీ ప్రత్యేక అవసరాలు గల వ్యక్తులు, సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల శాఖ ఆధ్వర్యంలో నిషేధిత మత్తుపదార్థాలు మానవ అక్రమరవాణా వ్యతిరేక వాకథాన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఐఏఎస్ తో పాటు కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ ఇతర అధికారులు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ, నిషేధిత మత్తుపదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ, యువత మరియు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వినియోగం య్నొక్క దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతో పాటు కళాశాలల్లో కూడా రాచకొండ కమిషనరేట్ ద్వారా ప్రభుత్వ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ మాట్లాడుతూ సాధారణ ప్రజలు, విద్యార్థులు అందరూ డ్రగ్స్ రహిత సమాజం తమ బాధ్యతగా భావించాలని,తమ పరిసరాల్లో, కాలేజీల్లో,పాఠశాలల్లో మత్తు పదార్థాల వాడకం గురించి పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. తెలిసీ తెలియక మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని,యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తుపదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని తెలిపారు.డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత తమ వంతు భాధ్యత నిర్వహించాలని,డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు,తమ దృష్టికి వచ్చే నిషేధిత డ్రగ్స్ సరఫర, వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారితో "మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్పరిణామాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం,కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియచేస్తానని, డ్రగ్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని,డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామినవుతానని" ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎల్బి నగర్ ప్రవీణ్ కుమార్, ఐపిఎస్, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ వుమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, ఏసిపి నరేందర్ గౌడ్, ఇతర అధికారులు మరియు పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను చదివించాలి: లింగ నిష్పత్తిని అరికట్టాలి

- ఎస్ఐ నాగలక్ష్మీ



**సంగారెడ్డి :** ఆడపిల్లలను చదివించి వారిని ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు తోడ్పాటు అందించాలని ఎస్ఐ నాగలక్ష్మీ అన్నారు. గురువారం సంగారెడ్డిలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం జిల్లా శిశు సంక్షేమ శాఖ,మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆడపిల్లలకు చదువు ప్రాముఖ్యతను వివరించారు. అదే విధంగా విద్య వల్ల ఉద్యోగం, ఆర్థిక అభివృద్ధి, చట్టాలు మరియు వాటి శిక్షలు మానసిక ఒత్తిడి లను అధిగమించే అవకాశం ఉంటుందన్నారు. భ్రుణహత్యలను ఆపడానికి, క్షీణిస్తున్న లింగ నిష్పత్తిని అరికట్టడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్ , కళాశాల ప్రిన్సిపల్ సునీత, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయ కర్త పల్లవి, విశాల మరియు కళాశాల సిబ్బంది , విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# మూత వడిన కచ్చిరెడ్డి గూడ గ్రామ ప్రాథమిక పాఠశాల పున:ప్రారంభం



**శంకర్ పల్లి జూన్ 27 (ప్రజా జ్యోతి)** శంకర్పల్లి మండలంలోని మాసానిగూడ గ్రామపంచాయతీ పరిధిలో గల కచ్చిరెడ్డి గూడ ప్రాథమిక పాఠశాల గత దశాబ్ద కాలంగా విద్యార్థులు లేనందును మూత పడడం జరిగింది.రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జీరో ఎన్రోల్మెంట్ బడులను పూన: ప్రారంభించవలసిందిగా కోరగా రాష్ట్ర,మరియు జిల్లా స్థాయి విద్యాధికారుల ఆదేశాల మేరకు గురువారం మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్,మండల నోడల్ ఆఫీసర్ నరహరి,మరియు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నర్సింగ్ రావు స్థానిక గ్రామ పెద్దలను కలుపుకొని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల కచ్చిరెడ్డి గూడ బడిని పున: ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాధికారి సయ్యద్ అక్బర్ మాట్లాడుతూ ఉన్నత స్థాయి అధికారుల సూచనల మేరకు మూత వడినటువంటి కచ్చిరెడ్డి గుడా పాఠశాలను స్థానిక విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని గ్రామస్తుల సహకారంతో ప్రారంభించరు, విద్యార్థులు ఇకనుంచి ఎవరు కూడ బడికి దూరం కాకుండ,బాడీడు పిల్లలందరూ బడిలో ఉండేందుకు గాను పాఠశాలను తిరిగి ఓపెన్ చేయడం జరిగిందని,ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా ధనలక్ష్మి అనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలును నియమించడం జరిగిందని, తల్లిదండ్రులు ఇకనుంచి మీ పిల్లలందరిని క్రమం తప్పకుండ బడికి పంపించాలని,ప్రభుత్వం విద్యార్థులందరికీ ఉచిత పాఠ్య పుస్తకాలు,మధ్యన భోజనం,ఏకరూప దుస్తులు అందించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ శుభ సందర్భంగా గ్రామ పెద్దలు మల్లెపూల శంకరయ్య విద్యార్థులకు పలకలు,బలపాలు,నోటు పుస్తకాలు,పెన్ను,పెన్సిల్లు అందించరు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహమ్మద్ తాహేర్ అలీ మర్పల్లి అశోక్,సి ఆర్ పి రాజశేఖర్,గ్రామస్తులు నర్సింలు,ఆదిల్, జయనందం, మోయిన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

- ప్రిన్సిపల్ కూకుట్ల యాదయ్య - ఖాళీల ప్రాధాన్యత మేరకు ప్రవేశాలు

**యాచారం, జూన్ 27 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాల కోసం ఈ నెల 26 నుండి వచ్చే నెల 12 వరకు ఆన్లైన్ ప్రాతిపదికన దరఖాస్తు చేసుకోవాలనీ యాచారంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల శంషాబాద్ ప్రిన్సిపల్ కూకుట్ల యాదయ్య గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఆసక్తి కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ప్రవేశాల కోసం ఆన్లైన్ లో సంస్థకు సంబంధించిన వెబ్సైట్ ద్వారా రూ. 100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల విషయంలో ఎవరు ప్రధాన కార్యాలయానికి వెళ్ళరాదని సూచించారు. ఖాళీల ప్రాధాన్యతను బట్టి ప్రవేశాల కోసం ప్రధాన కార్యాలయం నుంచి సమాచారం అందజేస్తారని దరఖాస్తు చేసుకునే వారంతా విషయాన్ని గమనించాలని కోరారు.

# ఫ్లైఓవర్ మాత్రమే నిర్మించండి

- ప్రజలను ఇబ్బందికి గురి చేయకండి
- అభివృద్ధి రంగానికి పెద్దపీట విజయవాడ హైవే
- కళ్లెం నవ జీవన్ రెడ్డి కొప్పుల నరసింహారెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** నేషనల్ హైవే అభివృద్ధి పనుల్లో భాగంగా ఆర్ అండ్ బి శాఖ వారు ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా అండర్ పాస్ లు నిర్మిస్తున్నారని, భారతీయ జనతా పార్టీ హయత్ నగర్ మరియు మన్సూరాబాద్ కార్పొరేటర్లు కళ్లెం నవ జీవన్ రెడ్డి మరియు కొప్పుల నర్సింహా రెడ్డి బీజేపీ నాయకులతో కలసి ఫనామా చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ అండ్ బి శాఖ అధికారులు కనీసం స్థానికంగా ఉండే ప్రజల గురించి ఆలోచించకుండా పనామా మరియు హయత్ నగర్ లో అండర్ పాస్ నిర్మాణం చేపడుతున్నారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు అండర్ పాస్ లు నిర్మించడం వల్ల రోడ్డుకు ఇరువైపులా ఉండే కమర్షియల్ షాప్స్ వారికి వ్యాపారం చేసుకుంటున్నా వారికి జీవనోదిపాది లేకుండా అవుతుందని వారికి జీవన ఆధారమే కోల్పోయే ప్రమాదం ఉందని, అంతేకాకుండా ఆ పరిసర ప్రాంతాల్లో ఉండే ప్రజలకు కూడా యూటర్న్ లా సమస్యలు ఏర్పడతాయని వారు తెలిపారు. గత రెండు రోజుల ముందు భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి అండర్ పాస్ నిర్మాణాలు వెంటనే నిలిపి వేసి పిల్లర్ లతో కూడిన ఫ్లైఓవర్ నిర్మించాలని నిరసన వ్యక్తం చేసినప్పటికీ అండర్ పాస్ నిర్మాణల పనులు కొనసాగడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ యొక్క విషయాన్ని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ దృష్టికి కూడా తీసుకెళ్లామని ఎట్టి పరిస్థితిలోనూ ప్రజలకు ఇబ్బంది కలిగించే అండర్ పాస్ లా నిర్మాణాలను అడ్డుకుంటామని వారు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం లో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ ఎల్. బి. నగర్ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ జిల్లా నాయకులు విజయ్ కుమార్ గ ప్రభాకర్ పారంద మహేష్ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మైనింగ్ అనుమతులు ఇవ్వొద్దు

- ప్రజా అభిప్రాయ సేకరణలో అంతారం గ్రామ ప్రజలు
- పశువులు వన్యప్రాణులు జీవకోటి మనుగాడకు ప్రమాదంగా మారిన మైనింగ్స్
- మైనింగ్ రద్దును కోరుతూ గ్రామ సభ తీర్మానాన్ని అధికారులకు అందజేసిన గ్రామస్తులు





**చేవెళ్ల జూన్ 27 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం అంతరం గ్రామంలో ఎస్ఆర్ మినరల్స్ మైనింగ్స్ సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా 55 ఎకరాలలో ఐరన్ బాక్సైట్ మైనింగ్ జరుపుతున్నారు. ఇదే "ఎస్ ఆర్ మినరల్స్ మైనింగ్స్" సంస్థ మరో 27ఎకరాల్లో అదనపు మైనింగ్ కోసం అనుమతుల కోసం రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు దరఖాస్తు చేసుకుంది. ఈ మేరకు రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అంతారం పంచలింగాల గుట్టల్లో గురువారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పొల్యూషన్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ వాస్తవ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ, చేవెళ్ల ఆర్డీవో సాయిరాం ఎమ్మార్వో కృష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు, పలు ఎస్సీవోస్ ప్రజాభిప్రాయ సేకరణకు హాజరయ్యారు. ప్రజాభిప్రాయ సేకరణలో అంతరం గ్రామస్తులు మైనింగ్ తవ్వకాలను తీవ్రంగా వ్యతిరేకించారు. అధికారుల ముందు మాకొద్దు ఈ మైనింగ్ అంటూ ప్లకార్డులు చేతబట్టి నిరసన తెలియజేశారు.పర్యావరణానికి జీవకోటి మనుగడకు పశువుల గ్రామస్తుల పాలిట ఎస్ఆర్ మైనింగ్ అండ్ మినరల్స్ శాపంగా మారిందని గ్రామ ప్రజలు ప్రజాభిప్రాయ సేకరణలో ఏకగ్రీవ తీర్మానం చేసి ముక్తకంఠంతో మైనింగ్ ను వ్యతిరేకించారు.మైనింగ్ పొల్యూషన్ వల్ల గ్రామస్తుల ఆరోగ్యం క్షీణిస్తుందని రైతులు వేసిన పంటలు పండడం లేదని జీవకోటి మనుగడకు ముప్పు వాటిల్లుతుందని పశుగ్రాసం దొరక్క గ్రామంలో పశువుల జాడకరువైందని అధికారుల ముందు గ్రామస్తులు తమ గోడును వెళ్లబుచ్చారు. ఉన్న మైనింగ్ వల్ల ఊరు కలుషితం అయిందని అన్నారు. పంచలింగాల గుట్టలో మైనింగ్ వల్ల పొల్యూషన్ ఒక సమస్య అయితే దాని కిందనే ఉన్న ఫిష్ ఫుడ్ కంపెనీ నుంచి వచ్చే దుర్గంధం నీరు వాననకు గ్రామస్తుల ఆరోగ్యం పూర్తిగా క్షణించిపోయాయన్నారు. 55 ఎకరాల "ఎస్ ఆర్ మైనింగ్ మినరల్స్" పర్మిషన్ రద్దు చేయాలని గ్రామస్తులు ముక్తకంఠంతో వ్యతిరేకించారు. ప్రస్తుతం చేపడుతున్న మైనింగ్ సే వద్దు అంటే అదనపు అనుమతుల కోసం మైనింగ్ సెండ్ మినరల్స్ సంస్థ మరో 27 ఎకరాల్లో అదనపు అనుమతుల కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేయడం విడ్డూరంగా ఉందని ప్రజలు ఉద్వేగ భరితమైన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సార్ మైనింగ్ అండ్ మినరల్స్ తో పాటు పక్కనే ఉన్న ఫిష్ ఫుడ్ కంపెనీ ని కూడా మూసివేయాలని పర్యావరణ అనుమతుల కోసం ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామస్తులు అధికారులకు విన్నవించుకున్నారు. ఎస్ ఆర్ మైనింగ్ మినరల్స్" సంస్థకు అనుమతులు పూర్తిగా రద్దు చేయాలని పర్యావరణ అనుమతుల కోసం ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ సేకరణలో ఎన్నిసార్లు వ్యతిరేకించిన అధికారుల తీరు మారడం లేదని మండిపడుతున్నారు. గతంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామస్తులు మైనింగ్ వ్యతిరేకించిన ప్రజాభిప్రాయాన్ని లెక్కచేయకుండా ఎస్ ఆర్ మైనింగ్ సెండ్ మినరల్స్ సంస్థకు అనుమతులు ఇచ్చారని ఇప్పుడు కూడా అధికారులు ప్రజాభిప్రాయాన్ని పక్కనపెట్టి మైనింగ్ కు అనుమతిస్తే జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యులవుతారని గ్రామస్తులు అధికారులను హెచ్చరిస్తున్నారు.

### ఇప్పలపల్లి జగన్నాథ్ రెడ్డి పంచమ వర్ధంతి సందర్భంగా

## రేపు కల్లేపల్లి గ్రామంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

- హాజరుకానున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**రాజాపూర్ జూన్ 27(ప్రజాజ్యోతి):-** బాలానగర్ ఉమ్మడి మండలంలో రాజకీయపరంగా తనదైన ముద్ర వేసుకున్న సింగిల్ విండో మాజీ చైర్మన్ ఇప్పలపల్లి జగన్నాథ్ రెడ్డి పంచమ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆయన స్వగ్రామం కల్లేపల్లిలో గ్రామంలో గల పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయనున్నట్లు ఆయన కుమారులు భరత్ కుమార్ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డిలు తెలిపారు.ఉమ్మడి బాలానగర్ మండలంలో రాజకీయ పరంగా మంచి నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న ఇప్పలపల్లి జగన్నాథ్ రెడ్డి ... మూడు పర్యాయాలు బాలానగర్ మండల సింగిల్ విండో చైర్మన్ గా... రెండుసార్లు కల్లేపల్లి గ్రామ సర్పంచ్ గా.... అలాగే కో-ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ గా విధులు నిర్వహించి పలువురి మన్ననలు పొందారు. స్వర్గీయ తన తండ్రి జ్ఞాపకార్థంగా కల్లేపల్లి గ్రామ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నామని...ఈ కార్యక్రమానికి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి హాజరు కానున్నారని, పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు హాజరై పంచమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని తమ తండ్రి కల్లేపల్లి జగన్నాథ్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఈ సందర్భంగా వారి కుమారులు భరత్ కుమార్ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డిలు విజ్ఞప్తి చేశారు.



## నిమ్జ్ లో భూమిలేని వ్యవసాయ కూలీలకు పునరావాసం కల్పించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్



**సంగారెడ్డి :** నిమ్జ్ లో భూమిలేని వ్యవసాయ కూలీలకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. గురువారం నేషనల్ ఇన్వెస్ట్మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ (నిమ్జ్) పరిధిలోని ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామ వ్యవసాయ కూలీలు పునరావాసం కల్పించాలని కలెక్టరేట్ ఏవో పరమేశ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్కల్, ఝరసంగం మండలాల్లో 12,600 ఎకరాలను నిమ్జ్ కోసం ప్రభుత్వం భూములను సేకరిస్తుందని, ఇప్పటికే రైతులు సరైన నష్టపరిహారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటు కోసం అనుమతులు ఇస్తుండడంతో వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకుండాపోయిందన్నారు. గత అనేక ఏళ్లుగా రైతుల వద్ద వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, రైతుల భూములు లాక్కోవడంతో వ్యవసాయ కూలీలకు పని పోయిందన్నారు. వ్యవసాయ కూలీలను పునరావాసం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బాబురావు, వ్యవసాయ కార్మిక సంఘం ఝరసంగం మండల నాయకులు మనోహర్, జయమ్మ, బర్దిపూర్ గ్రామ వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేయాలి

- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్
- నిరుద్యోగ సమస్యల పరిష్కారానికే డివైఎఫ్ఐ సర్వే



**యాచారం, జూన్ 27 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పారదర్శకంగా ఉద్యోగ నియామకాలను చేపట్టాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ అన్నారు. మంథన్ గౌరెల్లిలో గురువారం డివైఎఫ్ఐ అధ్వర్యంలో ఆ నాయకులు నిర్వహిస్తున్న యువజన సర్వేను వెంకటేష్ పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందని హామీ మేరకు ఆయా శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల కోసం నోటిఫికేషన్ లు విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. ఉద్యోగాలు ఇచ్చేంతవరకు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి రూ.4 వేలు ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేయడంతో యువత తీవ్రమైన ఇబ్బందులుపడ్డారని అన్నారు. గ్రూప్ పోస్టులను పెంచి భర్తీ చేయడంతో పాటు గురుకుల విద్యాసంస్థల్లో వివిధ కేటగిరీల్లో కొత్తగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు నెలలు గడుస్తున్నా పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వలేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత సమస్యలపై డివైఎఫ్ఐ సర్వే నిర్వహిస్తుందని సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.జగన్, జిల్లా ఉపాధ్యక్షులు అలంపల్లి జంగయ్య, చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలంతా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జడ్జి పి శ్రీదేవి
- చట్టాలపై మహిళలకు అవగాహన కార్యక్రమం



**యాచారం, జూన్ 27 (ప్రజాజ్యోతి):** మహిళలపై నిత్యం జరుగుతున్న వివక్షతపట్ల మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జడ్జి పి శ్రీదేవి అన్నారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా మేడిపల్లి నక్కర్తలో గురువారం మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించడంతోపాటు మహిళా సమస్యలపై ఉచిత సామాజిక న్యాయ సలహాలు అందించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ దేశంలో ప్రతి మనిషి గౌరవప్రదంగా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని పేర్కొన్నారు. మహిళలపై బలవంతంగా జరుగుతున్న అఘాయిత్యాల నియంత్రణకై మహిళలు చైతన్యం కావాలని అన్నారు. అవయవ వ్యాపారం, లైంగిక దోపిడీ, బానిసత్వం, ఇతర అవమానకర దాడుల గురించి సంస్థ ద్వారా వివరించినట్లు పేర్కొన్నారు. స్త్రీల హక్కులు, చట్టాలు, బాల్య వివాహాలు, లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టంతోపాటు తదితర చట్టాలను వివరించారు.స్త్రీల సమానత్వం కోసం వారి హక్కులను కాపాడటం కోసం నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్సై కిషన్, ప్యారా లీగల్ వాలంటరీలు బోడ కృష్ణ, బోడ అబ్బయ్య, ఎంపీటీసీ మొరుగు శివ లీల, డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, మహిళలు తదితరులు పాల్గొన్నారు.